విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

మంగళవారం 29 అక్టోబరు 2024 8 పేజీలు

యువతను మోసగించిన మోదీ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : దేశంలోని యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం యువతను మోసం చేసిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. ఏఐవైఎఫ్ గుంటూరు నగర నిర్మాణ సమావేశం గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో ఆదివారం సాయంత్రం జరిగింది. నగర అధ్యక్షులు చిన్నిపోతుల శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినా దేశ యువతకు ఎటువంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. దేశ యువతను నరేంద్ర మోదీ మాయమాటలతో పక్కదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశ సంపదను వారి మిత్రులైన అదానీ, అంబానీలకు దారదత్తం చేస్తున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులపై, గిరిజనులపై, ముస్లిం మైనారిటీలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, అందరూ అన్నదమ్ముల్లా కలిసికట్టుగా ఉన్న దేశ ప్రజలను విడగొట్టే విధంగా ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్, బజరంగ్ దళ్ దుష్టశక్తులు నిత్యం ఏదో రకంగా మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టి వారి పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. రాజ్యాంగ హక్కుల్ని ఎన్డీఏ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. నరేంద్ర మోదీ ప్రస్తుతం అధికారంలో ఉన్నాడంటే దానికి కారణం చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్‌లేనని అన్నారు. ఒకవేళ ఎన్డీఏ కూటమి నుంచి బయటికి వస్తే నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎప్పటికైనా కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న

-మిగతా 2 లో ...

విజయవాడ ధర్నా చౌక్‌లో సోమవారం అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని 'మహా విజ్ఞాపన దీక్ష' జరిగింది. ఈ దీక్షకు సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, నగర కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టు రమణారావు తదితరులు సంఘీభావం తెలిపారు.
-విశాలాంధ్ర-విజయవాడ

మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి : ఏఐఎస్ఎఫ్

6

అర్జీల పరిష్కారంలో
జాప్యం వద్దు : జేసీ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ అధికారులను ఆదేశించారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఆర్ఓ కె. చంద్రశేఖరరావు, కేఆర్ఆర్‌సి ఎస్డీ సి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డీఓ కె.స్వాతి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించారు. మొత్తం 128 అర్జీలను జిల్లా యంత్రాంగం స్వీకరించారు. రాష్ట్ర రైతు సంఘం కృష్ణాజిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి

-మిగతా 2 లో ...

పారిశుద్ధ్య పనుల్లో
నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యంగా ఉండేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. ఇప్పటికే నగరంలో 90 రోజుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేస్తున్నా కొందరు నిర్లక్ష్యంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పండరీపురం, అశోక్ నగర్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను సోమవారం కమిషనర్ పరిశీలించారు. పనులపై అసహనం వ్యక్తం చేశారు. తొలుత పండరీపురం 2, 3 లైన్లు పరిశీలించి, రోడ్ల మీద గార్బేజ్ కుప్పలు ఉండడం, డ్రైన్లలో మురుగుపారుదల లేకుండా ఉండడం గమనించి, పారిశుధ్య పనులపై స్థానికుల ఫిర్యాదులను తీసుకొని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్న స్థానిక శానిటేషన్ కార్యదర్శి ఎం.రాజకుమారిని విధుల నుంచి సస్పెండ్ చేయాలని సీఎంఓహెచ్‌ని ఆదేశించారు. గత 10 రోజుల నుంచి నగర పరిశుభ్రత కోసం 90 రోజుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టడం, ప్రత్యేక పర్యవేక్షణకు సీనియర్ అధికారులను కేటాయించడం వంటి చర్యలు తీసుకుంటూ, టెలి కాన్ఫరెన్స్,

-మిగతా 2 లో ...

ఏఐఎస్ఎఫ్ 29వ మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ: ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 11:30 గంటలకు స్థానిక దాసర భవన్ నందు ఏఐఎస్ఎఫ్ 29వ నగర మహాసభ పోస్టర్లు ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం. సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బకాయి ఉన్న విద్యా దీవెన వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకాన్ని పున: ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏఐఎస్ఎఫ్ విజయవాడ 29వ మహాసభ మంగళవారం జరుగుతుందని తెలిపారు. మహాసభని పురస్కరించుకుని ఉదయం 10 గంటలకు ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాల నుంచి చుట్టుగుంట సర్కిల్ మీదుగా విశాలాంధ్ర ఆఫీస్ వరకు విద్యార్థులతో పెద్ద ఎత్తున ప్రదర్శన జరుగుతుందన్నారు. ప్రతినిధుల సభ ప్రారంభం ముందుగా ఏఐఎస్ఎఫ్ పతాకావిష్కరణ జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు సమస్యల పైన చర్చించి రానున్న కాలంలో ఆ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందన్నారు. ఈ సభకు ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు ప్రస్తుతం ఉన్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని చెప్పారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ కార్తీక్ , విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రంజిత్ , ఏ జగదీ , నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోండి



విశాలాంధ్ర-విజయవాడ: నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు చేస్తున్న బార్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలనీ ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల భార్గవ్, లంకా గోవింద రాజులు కోరారు. ఈ మేరకు ఏఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఇన్చార్జి కలెక్టరు నిధి మీనాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ నగరంలో బారులు నియమాలకు విరుద్ధంగా అమ్మకాలు కొనసాగిస్తున్నా అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. నగరంలో కొన్ని బార్లు ముఖ్యంగా హనుమాన్ పేట , రాణి గారి తోట, సింగ్ నగర్, కృష్ణలంక ప్రాంతాలలో ఉన్న వివిధ బార్లు వాళ్లకు

-మిగతా 2 లో ...

సజావుగా ధాన్యం సేకరణ : డీఎస్ఓ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం: జిల్లాలో ఖరీఫ్ సీజన్ 2024కు సంబందించి ధాన్యం సేకరణ సజావుగా సాగేందుకు కృషి చేయాలని జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సృజన రెవెన్యూ అధికారులకు దిశ నిర్దేశం చేశారు. జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో డిప్యూటీ తహసీల్దార్లు, వీఆర్ఓ లకు జిల్లాలో ధాన్యం సేకరణపై సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియలో ప్యాడీ ప్రొక్యూర్మెంట్ మొబైల్ యాప్ ఉపయోగించే విధానాన్ని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో కస్టోడియన్ అధికారులుగా వీఆర్ఓలు, వాహన కదలిక పర్యవేక్షణ అధికారిగా డిప్యూటీ తహసీల్దారు వ్యవహరిస్తారని, వీరు ఉదయం 8గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రెండు షిఫ్టుల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ధాన్యం రైతునుండి సేకరించు క్రమంలో రైతు సేవా కేంద్రం నుండి కేటాయించిన మిల్లుకు ధాన్యం చేరేవరకు ఇరువురు సమన్వయం చేసుకుంటూ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ధాన్యం ఎంత సేకరించింది, ధాన్యం రకం, తేమ శాతం, వాహనంలో ధాన్యం లోడింగ్ అన్‌లోడింగ్ సమయాలు, మిల్లు పేరు తదితర వివరాలు నమోదు చేసేందుకు తప్పనిసరిగా రిజిస్టర్‌ను నిర్వహించాలని అన్నారు. ధాన్యం సాధారణ రకం ఒక క్వింటాకు రూ. 2,300, ఏ గ్రేడ్ ధాన్యం రకం ఒక

-మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

యువతను మోసగించిన మోదీ

మోదీ మాటలు నీటి మూటలు అయ్యాయని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసరకుల ధరలు రోజురోజుకి పెరుగుతూనే ఉన్నాయని, అధిక ధరలను అరికట్టడంలో నరేంద్ర మోదీ పూర్తిగా విఫలం చెందారని, దేశ జీడీపీ రేటు పూర్తిగా పడిపోయిందని అన్నారు. యువత ఇప్పటికైనా మేలుకొని ఎన్డిఏ ప్రభుత్వం యువతకు చేస్తున్న అన్యాయాన్ని ఎదిరించాలని, యువకులందరూ కంకణబద్ధులై నరేంద్ర మోదీ మరోసారి అధికారంలో రాకుండా పోరాటాలకి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యువతకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కారణంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను నిర్మాణించడం జరుగుతుందన్నారు. భగత్ సింగ్ ఎంప్లాయి మెంట్ యాక్ట్‌ను ఆచరణలో తీసుకురావాలని, దేశంలో యువతకు వృత్తి, నైపుణ్యం, ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాలాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం యువతను గంజాయికి బానిసలుగా తయారు చేసిందని, రాష్ట్రానికి గంజాయి మాఫియాగా మార్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం యువతకు పెద్దపీట వేస్తున్నామని కల్లబొల్లి మాటలు చెప్పడం సరైనది కాదని, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి చల్లా మరియదాసు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, ఆకిటి అరుణ్ కుమార్, ప్రజానాట్య మండలి నగర అధ్యక్ష, కార్యదర్శులు చెవుల పున్నయ్య, మిట్టపల్లి మహేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ జీ, ఏఐవైఎఫ్ నగర నాయకులు దేవరాజు, కృపారావు, సిహెచ్ నాగ ఫణీంద్ర, ఏసుబాబు, హర్షవర్ధన్, హరీష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోండి

కేటాయించిన సమయానికి కాకుండా, ఇష్టానుసారంగా 24 గంటలు నడుపుతున్నారని చెప్పారు. ఈ విషయాన్ని అనేక సార్లు ఎక్సైజ్ శాఖ దృష్టికి తీసుకువచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లను, రాపిడో, వెహికల్ నడిపే వారి ద్వారా యువకులకు అర్థరాత్రి దాటిన కూడా అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని చెప్పారు. కొన్ని బార్లు ఉదయం సమయంలో కార్మికులు, కూలీలను కేంద్రం చేసుకుని మద్యం అమ్మకాలు చేపడుతున్నారని తెలిపారు. వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని లేకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బార్లపై దాడులు చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏఐవైఎఫ్ నగర నాయకులు లంకే సాయి, గుంజ క్రాంతికుమార్, శ్రీరం రవికుమార్, జి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ధాన్యం సేకరణ

క్వింటాకు రూ. 2,320 ప్రభుత్వం మద్దతు ధర కల్పించిందన్నారు. ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతుకు అండగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారులు, తహసీల్దారులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు : జేసీ

గౌరిశెట్టి నాగేశ్వరరావు గుడివాడ బంటుమిల్లి ప్రాంతాలకు వెళ్ళే బస్సులు తగ్గించకుండా, ఆలస్యం లేకుండా ప్రయాణికులకు, విద్యార్థులకు, వృద్ధులకు, మహిళలకు అసౌకర్యం లేకుండా నిర్వహించాలని, గుడివాడ డిపో ప్రాంగణంలో వాష్ రూంల పరిస్థితి అపరిశుభ్రంగా ఉందని, వాటిని అన్నివేళలా పరిశుభ్రంగా ఉండేట్లు చూడాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శివప్రసాద్, జిల్లా గృహ నిర్మాణ అధికారి వెంకట్రావు, డిసిహెచ్ఎస్ డా. శ్రావణ్ కుమార్, జడ్పీ సీఈఓ కె. కన్నమనాయుడు, మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్, పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, డిఎస్ఓ పార్వతి, పౌర సరఫరాల సంస్థ డీఎం సృజన, డిఎంహెచ్ఓ డా. గీతాబాయి, ఉద్యాన అధికారి జ్యోతి పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

క్షేత్ర స్థాయి పర్యటించారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, డీఈఈ కళ్యాణ రావు, ఏసీపీ రెహ్మాన్, ఎంహెచ్ఓ ఆనందకుమార్, స్పెషల్ శానిటేషన్ ప్రత్యేక అధికారి నిరంజన్, ఎస్ఎస్ సోమశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏ.బాబు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

జీవి మాల్‌లో మంటలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక పోస్టు ఆఫీసురోడ్డులోని జీవి మాల్‌లో సోమవారం మంటలు వ్యాపించాయి. జీవి మాల్ పై అంతస్తులో మంటలు వ్యాప్తి చెందడంతో ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపుచేశారు. పై అంతస్తులో ఏసీల కంప్రెసర్ల నుండి మంటలు వ్యాప్తి చెందినట్లు ఫైర్ అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఏటువంటి ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు.

బుడమేరు బాధితులందరికీ పరిహారం ఇవ్వాలి

మరోసారి ఎన్యూమరేషన్ చేసి అర్హులని గుర్తించాలి ... ఇన్‌ఛార్జ్ కలెక్టర్‌కు సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు వినతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బుడమేరు బాధితులకు అందరికీ పరిహారం ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని 32 డివిజన్లు వరద ముంపుకు గురైందన్నారు. పూర్తిగా జలదిగ్బంధంలో కూరుపోయాయని అన్నారు. వారిలో చాలా మందికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించిందన్నారు. ఇంకా మిగిలిన వారు కూడా ఎన్యూమరేషన్ చేసి అర్హులను గుర్తించాలన్నారు. ఈ విషయాన్ని కూడా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు కూడా తెలియజేశామన్నారు. ఎవరైతే ఆర్థిక సహకారం అందలేదో వ్యక్తి గతంలో అర్జీ తీసుకుని సీపీఐ ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జ్ కలెక్టర్‌కు అందజేశామన్నారు. వారుకూడా సానుకూలంగా స్పందించారన్నారు. నష్టపోయినా వరద బాధితులకు తక్షణమే ఆర్థిక సహకారం అందించాలన్నారు. ఇప్పటికే రెండు మాసాలు గడచిందన్నారు. వెంటనే మరోసారి ఎన్యూమరేషన్ చేసి వరద బాధితులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కే.వీ.భాస్కరరావు, పంచదార్ల దుర్గంబ, కొట్టు రమణారావు, పార్టీ నాయకులు రాయన గురునాథం, గూడేల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్లు స్వాధీనం

విశాలాంధ్ర-కంచికచర్ల: కృష్ణానది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక టిప్పర్ ను టాస్క్ ఫోర్సు పోలీసులు పట్టుకున్నారు. కంచికచర్ల మండలం మొగులూరు వద్ద కృష్ణానది నుండి గత కొంత కాలంగా భారీ ఎత్తున అక్రమరవాణా అవుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం విజయవాడ టాస్క్ ఫోర్స్ సిబ్బంది అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్లపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ సిబ్బంది మొగులూరు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏపీ 37 టీ ఈ 4437 టిప్పర్ను సోమవారం సాయంత్రం అదుపులోకి తీసుకుని కంచికచర్ల పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. లారీ యజమాని పట్ల సాంబయ్య పై ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు కంచికచర్ల పోలీసులు తెలిపారు.

ఆటో కార్మికుల నుంచి పార్కింగ్ ఫీజు వసూలు తగదు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆటో కార్మికుల నుంచి పార్కింగ్ ఫీజు వసూలు తగదని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు అన్నారు. సోమవారం గుడ్స్ ఆటో వర్క్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కెనాల్ రోడ్డు రథం సెంటర్లో వార్షికోత్సవం, జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోటేశ్వరరావు హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్స్ ఆటో వర్క్స్ యూనియన్ గత 20 సంవత్సరాలుగా ఆటో కార్మికులు ఇక్కడే జీవన ఉపాధి కొనసాగతుందన్నారు. పాతబస్తీలోని సామారంగ చౌక్, కెనల్ రోడ్డు కాళేశ్వరరావు మార్కెట్లోని వ్యాపార సముదాయాలు నుంచి ప్రజలు కొనుగోలు చేసిన సామాగిని తీకెళ్లాలంటే గుడ్స్ ఆటో సౌకర్యం ఉండాల్సిందే అన్నారు. గత 20 సంవత్సరాలుగా ఆటో స్టాండ్ నిర్వహణ ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ మధ్య కాలంలో కెనాల్ రోడ్డులోని పార్కింగ్ ఫీజులతో విచ్చలవిడిగా వారు తోచ్చిన పద్ధతిలో పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారని చెప్పారు. రూ. 50 నుంచి 100 రూపాయాల వరకు వసూలు చేస్తున్నారన్నారని అన్నారు. ఆటో కార్మికుల స్థితిగతులు గమనించి పార్కింగ్ ఫీజులు వసూలు విధానం లేకుండా చేయాలని చెప్పారు. రాబోయే కాలంలో ఆటో కార్మికుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ఏఐటీయూసీగా అండగా ఉంటామన్నారు. ఏఐటీయూసీ అధ్యక్షులు కే.ఆర్ .ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు,సహకారదర్శి రమణారావు కొట్టు రమణారావు, ఉపాధ్యక్షులు కంచర్ల నాగేశ్వరరావు, గుడ్స్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే కరీముల్లా, పి. నాగేశ్వర్ రెడ్డి, వెంకట్రావు ,పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు. అనంతరం కెనాల్ రోడ్డు మీదగా ప్రదర్శనగా నగరపాలక సంస్థల నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీ.జీ.ఆర్.ఎస్) కు వెళ్లి చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి గారికి విజ్ఞాపన పత్రం ఇచ్చారు.

మహిళా సమాఖ్య నాయకులు సింగంశెట్టి శివకుమారి మృతి



విశాలాంధ్ర-విజయవాడ: నగర మహిళా సమాఖ్య నాయకులు, సీపీఐ 46వ డివిజన్ సభ్యులు సింగంశెట్టి శివకుమారి (65) సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు ఒక కుమారె ఉన్నారు. ఆమె మరణ వార్త తెలియగానే సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు శివకుమారి ఇంటి వద్ద ఉంచిన భౌతికాయంపై పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ శివకుమారి భర్త సింగర్ శెట్టి హనుమంతరావు గతంలో పాత మూడో డివిజన్ పార్టీ సహాయ కార్యదర్శిగా పని చేశారు. మొత్తం కుటుంబం కమ్యూనిస్టు పార్టీలో పనిచేశారని గుర్తు చేశారు. పాతబస్తీ లంబాడి పేటలో ప్రాంతంలో పార్టీ విస్తరణకు తన కుటుంబం శక్తి వంచన లేకుండా పనిచేశారని తెలిపారు. పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు పంచదారుల దుర్గాంబ, కొట్టు రమణారావు, నగర కార్యవర్గ సభ్యులు డీవీ రమణబాబు, ప్రజానాట్యమండలి నాయకులు ఎస్కే నజీర్, స్థానిక పార్టీ కార్యదర్శి కుర్రా శివకుమార్, నాయకులు కరోటి వెంకటేశ్వరరావు, ఎన్పీ రమణ మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు ఓర్సు భారతి, నాయకులు దుర్గాసి రమణమ్మ ,చింతాడ పార్వతి, తదితరులు ఉన్నారు. శివకుమారి అంతిమయాత్ర పాతబస్తీ ,లంబాడి పేట సాయిరాం థియేటర్ సమీపంలోని ఆమె నివాసం నుంచి మంగళవారం ఉదయం 11 గంటలకు బయలుదేరుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు బి.ఎస్.వి.ఎల్.యస్ కాశ్యప్, తండ్రి భవిరిశెట్టి బాల వెంకట సుబ్రహ్మణ్యం నివాసం డోర్ నెం: 26-2-36A, ఆంధ్ర రత్నరోడ్డు, గాంధీనగర్, విజయవాడ-3 వారి అనుమతి తో తెలియజేయునది.

నా క్లయింటు ది.03-10-2024న తేదీ ఉదయం 11గం॥ల సమయంలో ఓరిజనల్ దస్తావేజు నెం:10810/2022, మరియు దానికి గల ఓరిజనల్ లింకు దస్తావేజు నెం: 12475/2019 జిరాక్సు కాపీ తీయించుకొను నిమిత్తం పై నుదహరించిన ఓరిజనల్ దస్తావేజులను కవరులో నుంచి మోటారు సైకిల్ పై గాంధీనగర్ సబ్ రిజిస్ట్రారు ఆఫీసు వద్ద నున్న జిరాక్సు సెంటరు కు వెళ్ళుచుండగా పై దస్తావేజులు పోయినవి.సదరు దస్తావేజులు నా క్లయింటు యొక్క భవానీపురం లోని హెచ్.బి కాలనీ నందు హౌస్, డోర్ నెం: 76-1-10/11, ఫ్లాట్ నెం:11,చ.అ. 394.44లు ఆస్తికి సంబంధించినవి. అవి ఎంత వెదికినను దొరకలేదు. కావున ఎవరికైన దొరికినచో పైన గల నా క్లయింట్ అడ్రసుకు గానీ, ఈ దిగువన గల నా అడ్రసుకు గానీ అందచేయగలరని మనవి

ఇట్లు:
కె.వి.వి. పరమేశ్వరరావు,
న్యాయవాది యన్.ఆర్.పి రోడ్డు,
గాంధీనగర్, విజయవాడ-3,
ఫోన్:9849599248

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో, విజయవాడ

E.P.208/2023 IN O.S.2062/2021

Between:

పల్లూరు సునీత - Decree Holder

మరియు

గుంటక మల్లిఖార్జునరెడ్డి, S/o. ముత్తారెడ్డి, R/o. 9-41, వికాక్ కాలేజీ రోడ్డు, నున్న గ్రామం, విజయవాడ రూరల్, ఎన్.టి.ఆర్.జిల్లా - Judgement Debtor

పైన తెలిపిన E.P.లో D.Hr., డిక్రీ బాకీ వసూలు నిమిత్తమై J.Dr. పై E.P. పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు J.Dr. పై కోర్టువారి ఎదుట హాజరు అగుటకు **11-11-2024వ తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున, J.Dr. పై తేదీనాడు ఉ॥గం॥ 10-30ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంముగా కానీ లేదా అడ్వకేట్ ద్వారాకానీ హాజరయి అభ్యంతరములను తెలుపుకొన వలయును. లేనిచో వరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది : 11-11-2024

Y. Srinivasa Reddy, Advocate,
Governerpet, Vijayawada-2.
Cell No. 9948084905

తేది : 28-10-2024, విజయవాడ

సావిత్రికి సీపీఐ నాయకుల నివాళులు

విశాలాంధ్ర-తిరువూరు: విస్సన్నపేట మండలం లక్ష్మీపురానికి చెందిన సీపీఐ నియోజకవర్గ నాయకులు కామ్రేడ్ వేగి వెంకటేశ్వరరావు సతీమణి వేగి సావిత్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం కలగర లక్ష్మీపురంలో వారి ఇంటి వద్ద వేగి సావిత్రమ్మ సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ సీపీఐ భూ పోరాటాల్లో రైతాంగ సమస్యల పరిష్కార ఉద్యమాలలో భర్త వెంకటేశ్వరరావుకి ఆమె సహాయ సహకారాలు ఎప్పుడూ ఉండేవని, ఎప్పుడూ నిత్యం ఏరియాకి పార్టీ నాయకులు కార్యకర్తలు వచ్చినప్పుడు వారి ఇంటి వద్దనే వారికి అన్నపానాలు, వారి ఇంట నాయకులు విశ్రాంతి తీసుకునేవారని అన్నారు. కమ్యూనిస్టుపార్టీలో పనిచేసే నాయకులు కార్యకర్తలు అన్న ఆమెకు చాలా ఇష్టం అందుకే భర్త వెంకటేశ్వరరావుని కమ్యూనిస్టు పార్టీ వైపుగా రాణించటానికి ఆమె కారణమని గుర్తు చేశారు. ఇప్పటికి కూడా వారి కుటుంబం కమ్యూనిస్టు కుటుంబంగానే కుమారులు ఉన్నారని, అందుకే నేటితరం నాయకులు కార్యకర్తలు సావిత్రమ్మ కమ్యూనిస్టు భావజాలాన్ని ఆమె ఆశయాలను నెరవేర్చటానికి పని చేసినప్పుడే ఆమెకు అర్పించినటువంటి నిజమైన నివాళులని కృష్ణయ్య గుర్తు చేశారు. ముందుగా ఆమె చిత్రపటానికి తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, విస్సన్నపేట మండల కార్యదర్శి మర్సకట్ల త్యాగరాజు, వి.కేశవ, షేక్ మస్తాన్, తదితరులు నివాళులర్పించారు.

కాంగ్రెస్ నాయకుల నివాళులు

కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపాటి లక్ష్మీ దాస్ పెద్దవరం గ్రామంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య తల్లి సావిత్రమ్మకు చిత్రపటానికి సోమవారం నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపాటి లక్ష్మీ దాస్, పెద్దవరం గ్రామ సర్పంచ్ గద్దె అప్పారావు, నాయకులు గంధం శ్రీనివాస రావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వరరావు, సీపీఐ తిరువూరు మండల కార్యదర్శి ఎన్ వనమాలి, కొప్పుల వీరస్వామి, వెల్లంకి రాధమ్మ తదితరులు నివాళులర్పించారు.

రెండో రోజు టీడీపీ సభ్యత్వం నమోదు

విశాలాంధ్ర-మచిలీపట్నం : హౌసింగ్ బోర్డ్ కాలనీలో టిడిపి సభ్యత్వ నమోదు సోమవారం రెండవ రోజుకు చేరింది. నియోజవర్గ పరిశీలకులు రాష్ట్ర పార్టీ కార్యనిర్వా కార్యదర్శి లుక్క సాయిరాం, తెలుగు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ హసీన్ బేగ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద రూపాయలతో సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యకర్తలకు గతంలో ఉన్న రెండు లక్షల బీమాను ఐదు లక్షలకు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు ప్రెసిడెంట్ నరహరశెట్టి జగన్మోహన్ రావు , సాతులూరి నాంచారయ్య , చిల్లిముంత ప్రవీణ్,వాడపల్లి రమేష్,మహమ్మద్ సిరాజ్ ఉద్దీన్,అమీన్ ,ప్రకాష్ , అనిత ,కాగిత బ్రహ్మాజీ , తదితరలు పాల్గొన్నారు.

మందుగుండు విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరి

విశాలాంధ్ర-విస్సన్నపేట : దీపావళికి ఏర్పాటు చేస్తున్న మందు గుండు సామాగ్రి దుకాణదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విస్సన్నపేట ఎస్ఐ రామకృష్ణ సూచించారు. నిబంధనలు పాటించని విక్రయదారులపై చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

మొవ్వ మండలంలో 11 షాపులకు అనుమతి

విశాలాంధ్ర-కూచిపూడి : దీపావళి సందర్భంగా మొవ్వ మండలంలో 11 బాణాసంచా విక్రయ షాపులకు అనుమతినిస్తూ లైసెన్సులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా అధికారుల బృందం సోమవారం స్థలపరిశీలన చేశారు. తాసిల్దార్ కే మస్తాన్, ఎస్సై ఎం సుబ్రహ్మణ్యం, ఫైర్ ఆఫీసర్లు కే వెంకటేశ్వరరావు (మొవ్వ), ఎం రాంబాబు (నిడుమోలు), మండల సర్వేయర్ ఏ కిషోర్, ఆర్ ఐ ఏ విజయ దుర్గ, ఆయా గ్రామ వి.ఆర్.ఓ.లు, డీలర్లు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండల పరిధిలో దీపావళి బాణసంచా విక్రయాల దుకాణాలు గోదాములకు పోలీసుల అనుమతి తప్పనిసరిని ఎస్ఐ బి.శ్రీను సోమవారం తెలిపారు. అనుమతి కి కావాల్సిన పత్రాలు గురించి స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు.

అక్రమ ఇసుక పట్టివేత

విశాలాంధ్ర- కంచికచర్ల: గండేపల్లిలో అక్రమంగా ఇసుకను డంపింగ్ చేసి వేరే ప్రాంతలకి రవాణా చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ బోనగిరి రాజు తన సిబ్బంది, మరియు రెవిన్యూ వారితో కలిసి దాడి చేసి ఇసుకను సీజ్ చేసి వారిని అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బోనగిరి రాజు తెలిపారు.

వరిలో మానుగాయ తెగులుకు నివారణకు చర్యలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: పొట్ట దశలో ఉన్న వరికి మాను కాయ తెగులు రావచ్చని దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలు పై డి.ఆర్.సి.,డి.డి. ఎ.జ్యోతిర్మణి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం మద్రివాడ గోపువానిపాలెంలలో వ్యవసాయ శాఖ మరియు జిల్లా రిసోర్స్ సెంటర్ వారిచే శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి ఎస్.గణేష్ రెడ్డి మాట్లాడుతూ రైతు సేవా కేంద్రం ద్వారా ధ్యానం కోనుగోలు ప్రక్రియ మొదలౌతుందని ధాన్యం మిల్లులకు చేరవేసే వాహనాలకు తప్పనిసరిగా జి.పి.ఎస్ పరికరాలు ఉండాలని తెలిపారు. డి.అర్.సి. ఎ.ఓ.పద్మజా గోపువాని పాలెం సర్పంచ్ యార్లగడ్డ భూషయ్య రైతులు యార్లగడ్డ రాజేంద్ర ప్రసాద్ కంఠంనేని రవిశంకర్ కొడాలి రుక్మిణీలు పాల్గొన్నారు.

లయన్స్ సేవ భవనంలో అన్నదానం



విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్‌లో సోమవారం జంగం నళిని బాయ్ జ్ఞాపకార్థం ఆమె భర్త మోహనరావు 100 మందికి అన్నదానాన్ని నిర్వహించి దుప్పట్లు పంపిణీ చేశారని గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటల నుండి శ్రీ సురక్ష మల్టీ స్పెషలిటి హాస్పిటల్ జనరల్ మెడిసిన్, ఊపిరితిత్తుల వ్యాధులు, కిడ్నీ సమస్యలు, ఎముకలు నిపుణులు, గుండె పరీక్షలు చేయించుకోవాలని శశికళ కోరారు.

అవినీతిని దూరంగా ఉండాలి : డీఆర్ఎం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అధికారులు-సిబ్బంది అన్ని రకాలుగా అవినీతిని విస్మరించి ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ. పాటిల్ పిలుపునిచ్చారు. విజయవాడ డివిజన్‌లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు (అక్టోబర్ 28- నవంబర్ 03) జరుగుతున్న సందర్భంగా సోమవారం డివిజనల్ ఆఫీస్ కాంపౌండ్‌లో అధికారులు,సిబ్బందితో సమగ్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ అధికారులు-సిబ్బంది అన్ని రకాలుగా అవినీతిని నిర్మూలించాలని, అన్ని రంగాలలో చట్టబద్ధత,నియమాలను పాటిస్తూ ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలన్నారు.అవినీతి రహిత భారతదేశం కోసం కృషి చేయాలని, సమగ్రతతో పని చేసే వ్యవస్థలో పారదర్శకత ఉండేలా చూడాలని సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. ఏడీఆర్ఎం శ్రీనివాసరావు కొండ(ఆపరేషన్స్) సీనియర్ డీపీఓ ఆనంద్ కట్ట, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెడన పోలీసులకు రివార్డులు

విశాలాంధ్ర-పెడన : జిల్లాలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడిన దొంగలను పట్టుకోవడంలో కీలకపాత్ర వహించిన పెడన పోలీసులను కృష్ణాజిల్లా ఎస్పి ఆర్.గంగాధరరావు రివార్డులతో సత్కరించారు. పెడన స్టేషన్ కు చెందిన ఎస్ ఐ జి. సత్యనారాయణ, కానిస్టేబుల్ కృష్ణమూర్తి, శంకర్లు ప్రధాన భూమిక పోషించిరని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లాలో పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలను నేరస్థుల నుండి స్వాధీనం చేసుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్పి గంగాధరరావు అభినందించారు.

స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల ధర్నా

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : 32 మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఉలిక్కి పడిన స్టీల్ ప్లాంట్ కార్మికులు కొన్ని నెలలుగా రిలే నిరాహారదీక్షలు చేపట్టినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోవటంలేదని విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మేరకు కె. అగ్రహారం వద్ద ఉన్న స్టీల్ ప్లాంట్ కార్యాలయం వద్ద సోమవారం కార్మికులు ధర్నా చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవాలని కష్టపడుతుంటే కేంద్రం నుంచి ప్లాంటు ను కాపాడే విధంగా చర్యలు ఉంటాయి అని కూటమి ప్రభుత్వం చెపుతుందని కానీ కేంద్రం నిర్ణయం మాత్రం వేరే విధంగా ఉందని అన్నారు. ప్లాంటును పూర్తి సామర్థ్యంతో నడపక,రా మెటీరియల్ కొనడానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతుంటే ఇప్పుడున్న ప్రభుత్వ పెద్దలు చోద్యం చూస్తున్నారని విమర్శించారు.ఉద్యోగులకు, ఒప్పంద కార్మికులకు ప్రతి నెలా సమయానికి జీతం అందక, తెచ్చుకున్న అప్పులకు వడ్డీలు కడుతూ తమ నడ్డి విరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని తమకు సొంత గనులను కేటాయించి ప్లాంట్ ని పూర్తి సామర్థ్యంతో నడపాలని, జీతాలు సకాలంలో చెల్లించాలని, ఒప్పంద కార్మికుల జీతాలు 6 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు విజయకుమార్, మన్నె శ్రీనివాస్, ప్రసాదబాబు, రామచందర్, వలిబాబు రాంప్రసాద్, హేమా నాయక్ ,విక్రమ్, దేవోజి తదితరులు పాల్గొని ప్లాంట్కి ఇంచార్జ్ రాయుడుకి వినతి పత్రం సమర్పించారు.

ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: ఎల్ఐసి యాజమాన్యం అక్టోబర్ 1, 2024 నుండి ప్రవేశపెట్టిన నూతన నిరంకుశ విధానాలకు నిరసనగా ఆల్ ఇండియా యూనియన్ నాయకుల పిలుపుమేరకు పట్టణంలోని ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన చేశారు. ఈ సందర్భంగా ఏజెంట్లు ఎల్ఐసి నూతన నిరంకుశ విధానాలకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీలపై జీఎస్టి రద్దు చేయాలని, పాలసీలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని, పాలసీలపై బోనస్ ను పెంచాలని, ఏజెంట్ల డిమాండ్లను ఎల్ఐసి యాజమాన్యం అంగీకరించేంత వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎం కొండయ్య, సెక్రటరీ ఏ సైదులు, ట్రెజరర్ టీ నరేంద్ర కుమార్, జోనల్ ఈసీ మెంబర్ పిసి వెంగళరావు, డివిజన్ జాయింట్ సెక్రటరీ జి మురళి కృష్ణ, ఏజెంట్లు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: భూ రీ సర్వే పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే రైతులు తెలపాలని, నష్టపోయిన నిజమైన హక్కుదారులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ గ్రామ సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుడ్లవల్లేరు రీ సర్వే డిటి జె. రత్నకుమారి రైతులకు తెలిపారు. ఉలవలపూడిలో భూ యజమానులు వారి భూముల గురించి అభ్యంతరాలు తెలిపేందుకు మరియు భూ సమస్యల పరిష్కారానికై సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ రైతులు వారి వద్ద ఉన్న రికార్డుల ప్రకారం ప్రస్తుతం ఉన్న విస్తీర్ణం, సర్వే అనంతరం నమోదు చేసిన విస్తీర్ణాలను సరిచూసుకొని అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని కోరారు. ఎల్ పి ఎం ప్రకారం ఎంత విస్తీర్ణం వచ్చిందని నిర్ధారింపబడిన ఆర్ ఓ ఆర్ డ్రాఫ్ట్ రిజిస్టర్ తుది దశకు వచ్చినది కనుక ఆ వివరాలను గ్రామసభ ద్వారా ఆ భూముల యజమానులకు చదివి వినిపించారు. ఆర్ ఓ ఆర్ డ్రాఫ్ట్ రిజిస్టర్లో ఏవైనా అభ్యంతరములు ఉన్న యెడల ఈ గ్రామ సభలో తెలుపుకొనవచ్చునని ప్రజలకు తెలియజేసారు. ఆ అభ్యంతరాలను పై అధికారుల ఆదేశాల మేరకు తిరిగి పరిశీలించి ఆర్ ఓ ఆర్ డ్రాఫ్ట్ రిజిస్టర్ నందు నమోదు చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్వేయర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

కోర్టు నోటీసు

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

CSO (I.A.No.) 763/2016 IN O.S.No.208/2011

BETWEEN:-

1. దిమ్మిటి జలాచంద్రుడు (Died)
2. దిమ్మిటి శివరామ ప్రసాద్

-- పిటీషనర్లు/వాదులు

మరియు

దిమ్మిటి సత్యనారాయణ వగైరా

- రెస్పాండెంట్సు/ప్రతివాదులు

To

R14 కాటూరి శివశంకర్, S/o భాస్కర్‌రావు
దొండపాడు గ్రామం, గుడివాడ మండలం, కృష్ణాజిల్లా.

పై నంబరు ఫైనల్ డిక్రి పిటీషన్‌లో 14వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకొనక అబద్దపు సంగతులతో త్రిప్పి పంపుచున్నందున, మీరు కోర్టుకు హాజరగు నిమిత్తం యీ ప్రకటన ద్వారా **ది.04-11-2024**వ తేదీకి వాయిదా వేసినారు. కనుక మీరు **ది.04-11-2024**వ తేదీన పై కోర్టు వారి ఎదుట పై తేదీన **ఉ॥10:30 గం॥లకు** స్వయంగా గాని, లాయరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

వాయిదా : **04-11-2024**

ఎం.వి.రామారావు, వాది తరపు న్యాయవాది,
భారత్ పెట్రోల్ బంకు ఎదురు,
మారుతీనగర్, విజయవాడ
సెల్ : 9848296228

విజయవాడ : **28-10-2024**

విద్యార్థుల ఇంటిభోజనంపై ఎంపీపీ ఆగ్రహం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని పాఠశాలల్లో మధ్యాన్న భోజనం పథకం ద్వారా ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుంటే మరలా విద్యార్థులు ఇంటి భోజనం తెచ్చుకోవాల్సిన అవసరం ఏముందని బంటుమిల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వెలివెల తారా శశి జ్యోస్న కృష్ణ (చినబాబు) పెదతు మ్మిడి జెడ్పీ పాఠశాల ఉపాధ్యాయులను ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పెదతుమ్మిడి జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహి స్తున్నా మధ్యాన్న భోజన పథకాన్ని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వెలివెల తారా శశి జ్యోస్న కృష్ణ (చినబాబు) సోమవారం పరిశీలించారు. 9వ తరగతి విద్యార్థులు భోజనం బాక్సులు తెచ్చుకోవడంపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఎందుకు విద్యార్థులు భోజనం చేయట్లేదని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి వెలివెల చినబాబు మాట్లడుతూ ప్రభుత్వం విద్యార్థులకు పలు రకాల పోషకాలతో కూడిన ఆహారాన్ని రోజుకు ఒక విధంగా అందజేసినా మధ్యాన్న బోజనపథకంపై పర్యవేక్షణ లేకపోవటం బాధాకరమన్నారు. పాఠశాలల్లో సకల సౌకర్యాలతో విద్యార్థులకు బోజనం పెడుతుంటే ఇంటివద్ద నుండి బోజనం తెచ్చుకోవల్సిన అవసరం ఏముందని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ఎస్ఎంసి చైర్మన్లు, తల్లిదండ్రులు పాఠశాలల్లో పిల్లల మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించాలని కోరారు. అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాళ్వా పంటకు అనుమతి ఇవ్వండి

విశాలాంధ్ర-కృత్తివెన్ను : దాళ్వా పంటకు అనుమతి ఇప్పించి తీరప్రాంత రైతాంగాన్ని కష్టాల నుండి గట్టెకించాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ను మండల ప్రజలు వేడుకున్నారు. సోమవారం అయన సంగమూడి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సంఘమూడి గ్రామంలో రైతులు దాళ్వా పంటఅనుమతిప్పించాలని వినతి పత్రం ఇచ్చారు. అనంతరం జరిగిన గ్రామసభలో కాగిత మాట్లాడుతూ త్వరలోనే గ్రామానికి సురక్షితమైన మంచినీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రెండో పంట విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ ను, జిల్లా మంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చానని తప్పకుండా రెండో పంటకు అనుమతి ఇచ్చే విధంగా ప్రయత్నిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఒడుగు తులసీరావు, ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, పాశం నాగమల్లేశ్వరరావు, దాసరి శ్రీనివాసరావు, కూనసాని చిన్న, కూనసాని శ్రీనివాసరావు, చేకూరి వెంకటరావు, నాగిడి చెన్నకేశవరావు, మాటూరు పెదబాబు, రావూరి తాతాజీ, దాసరి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోస్టర్ విధానాన్ని అమలు చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : కృష్ణా విశ్వవిద్యాలయ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ విధానాన్ని అమలుచేసి, పారదర్శకంగా వ్యవ హరించాలని కృష్ణా జిల్లా బీ.సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకు బోయిన సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం కృష్ణ యూనివర్సిటీలోని రెక్టారుకు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ యూనివర్సిటీ ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ విధానం అమలు పరచడం లేదని ఆరోపించారు. దీనివల్ల బీ.సీ లకు అన్యాయం జరుగుతోందని ఆవేదన చెందారు.బీ.సీలకు నూటికి 25 శాతం తో పాటు జనరల్ కోటా లో మరి కొన్ని ఉద్యోగాలు రోస్టర్ విధానాన్ని అమలు పరచడం ద్వారా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కోమటి శ్రీను, జన్ను గోవిందు, దనికొండ చిన్ని,నిక్కు రాధా కృష్ణ, బబ్బు, మోకా నరసింహ, నారేపాలెం నాని, ఎం.పవన్, తదితర బి.సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి సన్నిధిలో నాట్య అరంగేట్రం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ వేణుగోపాలుని సన్నిధిలో కూచిపూడి నాట్యాచారిణి ఏలేశ్వరపురాధికా బృందం ప్రదర్శించిన పలు అంశాలు రసాస్వాదులైనప్రేక్షకులను అలరింపజేశాయి. ఆరాధ్య అకాడమీ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ వ్యవస్థాపకురాలు ఏలేశ్వరపు రాధిక క్షేత్రయ్య పదాలను ప్రదర్శించారు. అలాగే ఆమె శిష్యులుమేడసాని ఉషస్వి, వక్కలగడ్డహరి ప్రియాంక, బిక్కిహరిమాన్విత, పి ఉత్తర, ఉన్ని కృష్ణన్, అయోధ్య రోహిత్, కొండపల్లి కేతనచౌదరి,కుప్పాలఅశ్విత లక్ష్మి తొలిసారిగాగజ్జెకట్టి వేణుగోపాలునికినృత్య నీరాజనం అర్పించారు.

అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయికి

విశాలాంధ్ర-కూచిపూడి : స్కూల్ గర్ల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 68వ జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో మొవ్వ శ్రీ మండల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు మొదటి రెండు స్థానాలలో నిలిచి నవంబర్ నెలలో శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట బాలుర జిల్లా పరిషత్ హైస్కూల్లో అండర్ 17 విభాగంలో 1500 మీటర్ల పరుగు పందెంలో పదవ తరగతి విద్యార్థినులు చైతన్య లక్ష్మి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, అన్నవరపు హాసిని రెండవ స్థానంలో నిలిచారు. వీరిని, పాఠశాల పీడీ అప్పికట్లరామారావును ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పసుపులేటి శివ కోటేశ్వరరావు, ఉపాధ్యాయ కార్యదర్శి జాకీ అహ్మద్, అభినందించారు.

స్వచ్ఛ సుందర చల్లపల్లి సైనికుల స్ఫూర్తితో .....

వక్కలగడ్డలో ఒకే ఒక్కడు

విశాలాంధ్ర-చల్లపల్లి : దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకున్నాడు వక్కలగడ్డ గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి శేషు... వివరాల్లోకి వెళితే చల్లపల్లి మండల పరిధిలోని వక్కలగడ్డ గ్రామానికి చెందిన ఆర్ఎంపి శేషు గ్రామానికి తనవంతు సహకారం అందించాలనే అభిలాషతో ఐదేళ్లుగా ప్రతిరోజూ తెల్లవారుజాము 4 గంటల నుండి 6 వరకూ పరిసరాలు పరిశుభ్రంచేస్తూ స్వచ్ఛ వక్కలగడ్డగా తయారు చేసేందుకు తహ తహ లాడుతుంటాడు. సీపీఐ క్రియాశీలక సభ్యుడిగా, ప్రజా నాట్య మండలి కళాకారుడిగా కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే అనేక కార్యక్రమాలలో తన పాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ..... మరో పక్క ఆర్ ఎం పి వైద్యునిగా ప్రజలకు వైద్య సేవలందిస్తూనే ప్రతీ రోజు తనవంతు సామాజికసేవగా వక్కలగడ్డ గ్రామంలోని రెండు బస్ షెల్టర్లు,మహిళామండలి,పరిసరాలు, రోడ్లు శుభ్రం చేస్తూనే, చెరువు గట్టు పై కొన్ని మొక్కలు నాటి సంరక్షిస్తూ స్వచ్ఛ వక్కలగడ్డ కోసం పాటు పడుతున్నాడు. వారంలో రెండు రోజులు శని,ఆది వారాల్లో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలతో కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. ప్రతీ గ్రామంలో ఇలాంటి కార్యకర్తలు నడుం బిగించి చీపుర్లు పట్టుకుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏ లక్ష్యంతో స్వచ్ఛ భారత్ కు పిలుపిచ్చారో ఆ లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ స్వచ్ఛ సుందర చల్లపల్లి రథ సారథులు డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్, డాక్టర్ పద్మావతి,స్వచ్ఛ సుందర చల్లపల్లి సైనికులను ఆదర్శంగా తీసుకొని తనవంతు సామాజిక సేవచేస్తున్నట్లుగా చెబుతున్నాడు.

సారథికి చలసాని స్వాగతం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మంత్రి కొలుసు పార్థసారధి పెదపారుపూడి మండలం వింజనంపాడు గ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి తన బృందముతో సోమవారం స్వాగతం పలికారు. ఆ గ్రామానికి చెందిన మండపాటి వీరయ్య కుమార్తె వివాహ విషయం తెలుసుకున్న మంత్రి సారథి ఆ నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం వరద బాధితులకు ప్రభుత్వం అందించే సహాయమును స్థానిక తహసీల్దార్ వై రంగారావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఆ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొమ్మ నారాయణస్వామి, కొడవళ్ళ వెంకటేశ్వరరావు, వీఆర్ఏ వీర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట బీసీ కాలనీలో ఉన్న మురుగునీటి సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చేపట్టారు. ఎ.కొండూరు రోడ్డు వైపు ఈ కాలనీ లోతట్టు ప్రాంతంగా మారటంతో, వర్షపు నీరు, మురుగునీరు బీసీ కాలనీలోని పలు ఖాళీ ప్రదేశాల్లో చేరి, నిల్వ ఉంటోంది. దీంతో ఆయా ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపించటంతోపాటు, అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ విషయమై పలుమార్లు స్థానికుల నుంచి ఫిర్యాదులు అందటంతో అధికారులు చర్యలు చేపట్టారు. కాలనీకి వెనుకవైపు ఉన్న రెడ్డిగూడెం రోడ్డు వెంబడి ఉన్న కాలువలోకి ఈ మురుగునీరు పారేందుకు అనువుగా కాలువలు తీయటంతో సమస్య పరిష్కారమైంది. పొక్లెయిన్ ఏర్పాటు చేసి, సోమవారం పంచాయతీ కార్యనిర్వాహణాధికారి హరికృష్ణ కుమార్ సిబ్బందితో కాలువలు తీయించే పనులు చేపట్టారు. కార్యక్రమంలో వీరితోపాటు ఆప్రాంత వార్డు సభ్యురాలు టి.సత్యవతి కూడా ఉన్నారు.

చేతి వృత్తిదారుల సమైక్య ఎన్టీఆర్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మైలవరం : ఆంధ్రప్రదేశ్లో 30 శాతం జనాభా 26 రకాల చేతివృత్తులపై జీవనం సాగిస్తున్నారని చేతివృత్తులకు ప్రభుత్వ ఆదరణ సహకారం లేకపోవడం చేతివృత్తుల పతనమవుతున్నాయని వారి సమస్యలపై ఎన్టీఆర్ జిల్లా చేతి వృత్తిదారుల సమైక్య మొదటి మహాసభ నవంబర్ 1వ తేదీన మైలవరంలో జరుగుతుందని మహాసభను జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ బుద్ధవరపు వెంకటరావు కోరారు. మైలవరంలోని మారుతి కళ్యాణ మండపంలో నవంబర్ 1వ తేదీ ఉదయం జరిగే మహాసభకు ముఖ్య అతిథులుగా చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర కార్యదర్శి కే రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ కోటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి లింగమయ్య, జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఔట్ ఫాల్ స్లూయిజ్ లను పరిశీలన

విశాలాంధ్ర-మోపిదేవి : ఇరిగేషన్ శాఖ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ అధికారులు సోమవారం మోపిదేవి మండలంలో పర్యటించారు. మోపిదేవి మండల పరిధిలో ఉన్న ఔట్ ఫాల్ స్లూయిజులను పరిశీలించారు. మోపిదేవి మండలం ఉత్తర చిరువోలులంక, పెదకళ్ళేపల్లి పరిధిలో ఉత్తర చిరువోలులంక - 1,-2, అయోధ్య, మంగలివానిసింకు ఔట్ ఫాల్ స్లూయిజులు పరిశీలించారు. ఔట్ ఫాల్ స్లూయిజుల ప్రస్తుత పనితీరు, సామర్థ్యం పరిశీలించారు. ఔట్ ఫాల్ స్లూయిజు కట్టడాల పటిష్టత, షటర్ల పనితీరు పరిశీలించారు. ఔట్ ఫాల్ స్లూయిజులు పునర్ నిర్మాణాలు చేయాల్సిన ఆవశ్యకతపై ఉన్నత అధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఈఈ ఎం.ఎస్.వి వేణుగోపాలరావు, డీఈఈ ఎం.నాగలక్ష్మి, ఏఈ కే.నిహారిక, ఇరిగేషన్ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రీ సర్వేలో తప్పులు సరి చేసుకోవాలి

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామాలలోజరిగిన భూముల రీ సర్వేలో ఏమైనా తప్పులు దొర్లితే రైతులు కంగారు పడకుండా సరి చేయించుకోవాలని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే (డి .ఐ .ఓ. ఎస్, ఉయ్యూరు) శివరామ ప్రసాద్ సూచించారు. మొవ్వ మండలం అయ్యంకి గ్రామపంచాయతీ కార్యాలయంలో రీ సర్వేలో జరిగిన భూ సమస్యల పరిష్కారం కోసం రీ సర్వే ప్రాజెక్టు పర్యవేక్షణలో సోమవారం నిర్వహించిన గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు పలు సూచనలు ఇచ్చారు. నోటిఫికేషన్,విస్తీర్ణం, ఫోన్ నెంబర్లు, సర్వే నంబర్లు తదితర అంశాలలో తప్పులు వచ్చినట్లయితే ఏ విధమైన ఇబ్బందులుపడాల్సిన పనిలేదని, వాటిని సరిచేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అయ్యంకి గ్రామంలో 2316. 33 ఎకరాలలో నిర్వహించిన రీసర్వేపైజరిగినగ్రామ సభలో పలువురు దరఖాస్తు అందజేశారు. గ్రామ సర్పంచ్ నాగబోయినసునీల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ పి జగన్ మోహన్ రావు, మండల సర్వేయర్ ఏ. కిషోర్, సచివాలయ సర్వేయర్ వీర్ల కావ్య, వీఆర్వో ఎస్ నరసింహారావు, కార్యదర్శి ఎన్.ప్రభు కుమార్ తోపాటు పెదసనగల్లు, భట్లపెనుమర్రు, అవురుపూడి, మొవ్వ-1 సర్వేయర్లుపాల్గొన్నారు.

క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-మంగళగిరి : ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వచ్చే ఏడాది జనవరిలో జరగనున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ పోటీలకు ఎంపిక కార్యక్రమం రెండవ రోజు నవులూరు క్రికెట్ స్టేడియంలో జరిగింది. ప్రీమియర్ లీగ్ పోటీలలో మంగళగిరి నియోజకవర్గం నుంచి ఒక జట్టు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నారు. గడిచిన రెండు రోజుల్లో 32 మంది బెస్ట్ ప్లేయర్స్‌ని ఎంపిక చేసి ఎ, బి జట్లులుగా విభజించారు. వారితో ప్రాక్టీస్ చేయించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే మంగళగిరి ప్రిమియర్ లీగ్ సిజన్-3లో మంగళగిరి జట్టు తరఫున పాల్గొనే అవకాశం కల్పించనున్నారు. మంగళగిరి అంటేనే క్రీడలకు అడ్డా అనేలా మంగళగిరి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేలా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకుంటున్నారు.

నగరపాలక సంస్థ లోగో రూపకల్పనకు ఆహ్వానం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ లోగో డిజైన్ రూపకల్పనలో యువకులు, ప్రతిభావంతులను భాగస్వామ్యం చేసేందుకు లోగో డిజైన్ రూపకల్పనకు పోటీలు నిర్వహిస్తున్నట్టు కమిషనర్ అలీం భాషా సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ ప్రాముఖ్యతను, చరిత్రను తెలియజేసే విధంగా డిజైన్ లోగోను రూపొందించాలని ఆయన సూచించారు. డిజైన్ చేసిన లోగోతో పాటుగా వారి పేరు, చిరునామా వివరాలను commissioner.mtmc@gmail.comకు నవంబర్ 10 లోగా పంపాలని, లోగో డిజైన్ పంపిన వారిలో మెరుగైన ప్రతిభ కనబరిచిన వారికి రూ.10 వేలు నగదు బహుమతి ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.

ఆచార్య స్వరూప రాణికి సన్మానం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎస్పీ బాలసుబ్రమణ్యం స్కూల్ ఆఫ్ పర్ఫామెన్స్ అండ్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ విభాగములో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూప రాణికి సన్మానం జరిగింది. ఈ నెల 26-28 తేదీల్లో జరిగిన యువజన ఉత్సవాలలో థియేటర్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ తరఫున పాల్గొని వన్ యాక్ట్ ప్లే, స్కిట్, మైమ్ వంటి మూడు అంశాలలో మంచి ప్రదర్శనలు ఇచ్చి ప్రథమ బహుమతి పొందారు. విభాగాధిపతిగా ఉన్న స్వరూప రాణి విభాగం అభివృద్ధికి అందిస్తున్న సహకారం పట్ల సిబ్బంది, విద్యార్థులు కళాకారులు సన్మానం చేశారు. ప్రముఖ రంగస్థలం, సినీ దర్శకులు, నటులు ప్రయోక్త అయినటు వంటి ఎంఎస్ చౌదరిని ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు

విశాలాంధ్ర- తెనాలి : ఈ నెల 26 నుంచి తెనాలి డియస్ఏ స్టేడియంలో జరుగుచున్న రాష్ట్రస్థాయి 14 సంవత్సరాలలోపు బాల బాలికల స్కూల్‌గేమ్స్ హ్యాండ్ బాల్ పోటీలు సోమవారం జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభతో ఘనంగా ముగిశాయి. ఈ పోటీలలో బాలుర విభాగంలో గుంటూరు ప్రథమ, చిత్తూరు ద్వితీయ, ప్రకాశం తృతీయ స్థానాలను పొందగా, బాలికల విభాగంలో గుంటూరు ప్రథమ, కృష్ణా జిల్లా ద్వితీయ, ప్రకాశం జిల్లా తృతీయ స్థానాలు సాధించారు. బహుమతి ప్రధానోత్సవ సభలో రోటరీక్లబ్ అధ్యక్షుడు ఈదర శ్రీనివాసరావు, కార్యదర్శి డి.మురళీ కృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ ట్రెజరర్ ఈదర వెంకట పూర్ణచంద్, స్వర్ణ హోటల్ అధినేత సుధీర్‌బాబు, గుంటూరు జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి యం.రవి, అసిస్టెంట్ సెక్రటరి బి.రమేష్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరి సిహెచ్ వినయ్ కుమార్‌లు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. టోర్నమెంటు నిర్వాహణకు సహకరించిన డబుల్ హార్స్ యాజమాన్యానికి, రోటరీ క్లబ్ వారికి, స్వర్ణహోటల్ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు. నవంబ రులో ఛత్తీస్‌ఘడ్‌లో జరుగబోయే జాతీయస్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టును ఎంపిక చేశారు.

'కాలుష్యం లేని దీపావళి..ఆనందమైన పండుగ' : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : దీపావళి పండుగపై ప్రజలకు అవగాహన కోసం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన 'కాలుష్యం లేని దీపావళి-ఆనందమైన దీపావళి' 'టపాసులను వదిలేద్దాం-దీపాలను వెలిగిద్దాం' ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, డీఆర్వో పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు, గుంటూరు ఆర్డీఓ కె.శ్రీనివాసరావు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మహమ్మద్ నజీనా బేగం, నోడల్ అధికారి తిరుపతి రెడ్డిలు కలక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలు మామూలు టపాసులు కాల్చొద్దని, హరిత టపాసులు వాడాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ శేషశ్రీ, ఏడీ చేనేత, జౌళి శాఖ వనజ, డీఎస్ఓ కోమలి పద్మ, పంచాయితీ రాజ్ ఎస్ఈ గుర్రం బ్రహ్మయ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వర్లు, గ్రౌండ్ వాటర్ డీడీ వందనం, హార్టీ కల్చర్ డిప్యూటీ డైరెక్టర్ రవీంద్ర, మత్స్య శాఖ ఏడి గాలి దేముడు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలకు శాశ్వత పరిష్కార చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఇస్తున్న అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, గంగరాజు, ఆర్డిఓ శ్రీనివాస రావు ప్రజల నుండి 211 ఫిర్యాదులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారం మరింత మెరుగ్గా నాణ్యతగా వుండాలన్నారు. సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కళాశాలల్లోను మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి :సీపీఐ

విశాలాంధ్ర-దాచేపల్లి : ప్రభుత్వ పాఠశాలల తరహాలోనే ఇంటర్మీడియట్ కళాశాలల్లో సైతం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంతో పాటు స్టడీ అవర్స్‌లో పౌష్టికాహారాన్ని కూడా ఇవ్వాలని సీపీఐ సీనియర్ నాయకులు తెలనాకుల సత్యనారాయణ, బుర్రి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మహాత్మాగాంధీ విద్యాభివృద్ధి ట్రస్టు చైర్మన్ తెలనాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో 21 సంవత్సరాల నుంచి దాతల సహకారంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం విదితమే. ఇదే తరహాలో సోమవారం నుంచి ఆరంభించిన స్టడీ అవర్స్‌లో భాగంగా ట్రస్టు ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు పోషకాహారాన్ని(బిస్కెట్ ప్యాకెట్లు) అందజేశారు. పబ్లిక్ పరీక్షల వరకు ప్రతి రోజు విద్యార్థులకు ఈ పౌష్టికాహారాన్ని ఉచితంగా ఇస్తారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు వాటి బలోపేతానికి ఈ పథకాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచైనా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీజే చంద్రశేఖర్ బాబు, అధ్యాపకులు జ్వాలాంబ, వెంకటరెడ్డి, నరసింహారావు, రవికుమార్, స్వాతి, ఝాన్సీ రాణి, వెంకటేశ్వర్లు, వాసు, కోటేశ్వరి, రవి, నర్మద తదితరులు పాల్గొన్నారు.

తెలుగు క్రీడాకారులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే తెలుగు క్రీడాకారులు, అథ్లెట్‌లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత ప్రోత్సాహాలు అందచేసి వారి ప్రతిభకు తోడుగానిలవాలని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ కోరారు. తెనాలి మండలం కోవెరం గ్రామానికి చెందిన పవర్ లిఫ్టర్ నాగం జ్ఞాన దివ్య ఈ నెల 4 నుంచి 13 వరకు దక్షిణాఫ్రికాలో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భారతదేశం తరఫున నాలుగు కాంస్య పతకాలు సాధించటం పట్ల ధర్మచరణ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవర్ లిఫ్టర్ నాగం జ్ఞాన దివ్యను ధర్మచరణ్ అభినందించి, సత్కరించారు. తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న పవర్ లిఫ్టర్ నాగం జ్ఞాన దివ్య లాంటి వారికి మరింత ప్రోత్సాహాలు అందచేస్తే అద్భుతమైన ఫలితాలు సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన దివ్య కుటుంబసభ్యులు, కోచ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై వచ్చిన ఆరోపణలు నిరాధారం

విశాలాంధ్ర-దుర్గి : మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డిపై వచ్చిన అవినీతి ఆరోపణలు నిరాధారమైనవని మండల ఎన్డీయే కూటమి నాయకులు ఖండించారు. ఎమ్మెల్యేపై వచ్చిన తప్పుడు వ్యాఖ్యలను ఖండిస్తూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పులి హరి మాట్లాడుతూ ఈ నెల 24వ (విశాలాంధ్ర కాదు) మాచర్ల శాసనసభ్యులు బ్రహ్మారెడ్డిపై ఒక పత్రికలో నిరాధారమైన వ్యాఖ్యలు ప్రచురించడం జరిగిందన్నారు. ఈ వ్యాఖ్యలని కూటమి ప్రభుత్వం తరఫున ఖండించారు. మాచర్ల నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా ఆరాచకం రాజ్యమేలుతున్న తరుణంలో ప్రజలను ఆరాచక శక్తుల ఆగడాలు నుంచి విముక్తి కల్పించాలని బ్రహ్మారెడ్డి రాజకీయ పునఃప్రవేశం చేశారని అన్నారు. ప్రతిరోజు వందలాది కార్యకర్తల సమస్యలు వింటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేపై నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం బాధాకరమని వారు అన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో లింగా రమేష్, తోటకూర శ్రీనివాసరావు, దుర్గెంపూడి జానికీరామయ్య, గర్నె రమేష్, రుద్రాల రవి, భీమా అమరయ్య, దొండపాటి చెన్నయ్య, వెలిదండి శ్రీను, కటకం రామారావు, జక్కా కొండలు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి నైతికబలం అందించాలి : ఎమ్మెల్యే జీవి

విశాలాంధ్ర - వినుకొండ :రాష్ట్రంలో యువత కోసం, వారి భవిత కోసం లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా నిర్విరామంగా కృషి చేస్తోన్న కూటమి అభ్యర్థుల గెలుపుపై యువత నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఇప్పుడు రాష్ట్రంలో జరగబోతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు రూపంలోనే పనిచేసే కూటమి ప్రభుత్వానికి నైతికబలాన్ని అందించాలని కోరారు. తమవరకు వినుకొండ నియోజకవర్గంలో 10 వేలమంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వారిలో సింహభాగం ఓట్లు కూటమి అభ్యర్థికి పడేలా తెలుగుదేశం కార్యకర్తలు ప్రచారం చేయాలన్నారు. సోమవారం ఎమ్మెల్యే జీవీతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వినుకొండ నియోజకవర్గ పరిశీలకుడు పంచుమర్తి భూపతిరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు నల్లబోతు శ్రీనివాసరావు, రఘుబాబు సమావేశమయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై చర్చించారు. అదే సమయంలో ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ఒకేరోజు ఆరువిధానాలు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని పట్టభద్రులైన యువత కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు.

పోలీసుల సేవలు వెలకట్టలేనివి : ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రజా సంక్షేమానికి పోలీసులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ సోమవారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడంతో సమానం కావున ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటానికి ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని సూచించారు. ఆ పోలీస్ అమరవీరుల నాటి త్యాగాల ఫలితమే నేడు మనం సంతోషంగా ఉంటున్నామన్నారు. ఆ పోలీస్ అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ఈ రోజు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అనేది మనం వారికి ఇస్తున్న నివాళి అని ఎస్పీ తెలిపారు. పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసిన ఏఆర్‌డియస్‌పి జి.మహాత్మా గాంధీ, వెల్ఫేర్ ఆర్ఐ యల్.గోపినాథ్, ఏఎన్ఎస్ ఆర్ఐ యువరాజ్, ఎంట్టీ ఆర్ఐ కృష్ణఅడ్మిన్ ఆర్ఐ యం.రాజా ని ఎస్పీ అభినందించారు. ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంలో సహకారం అందించిన డాక్టర్ కంజుల జగన్ మోహన్ రెడ్డి, శరత్ బాబు, వైస్ చైర్మన్ బత్తుల మురళీ, మేనేజింగ్ కమిటీ సభ్యులను ఎస్పీ అభినందించారు.

ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక శివయ్య భవన్‌ల్‌లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) వినుకొండ నియోజకవర్గ నిర్మాణ మహాసభను సోమవారం నిర్వహించారు. ఈ మహాసభకి ముఖ్య అతిథిలుగా సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ జీ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బుదాల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. విద్యారంగా సమస్య లు పరిష్కారం, విద్యార్థుల పోరాటం వల్లే జరుగుతుందని. దేశ స్వాతంత్రంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. 89 సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని పోరాటాలు కొనసాగిస్తూనే ఉందని అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తుందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్య విధానాం వలన అనేక మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాఠశాల విద్యకు దూరమవుతున్నారనానరు. ఈ విధానానికి వ్యతిరేకంగా వినుకొండ నియోజ కవర్గంలో పోరాటాలు నిర్వహిం చాలన్నారు. రాష్ట్రంలో సుమారుగా 70 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు జీవో నెంబర్ 77 వలన ఉన్నత పీజీ విద్యకు దూరమవుతున్నారన్నారు. గతంలో యువ గళం పాదయాత్రలో నేడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ జీవో నెం 77ను రద్దు చేస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట మీద నిలబడి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మటిక్ చార్జీలను విడుదల చేయాలన్నారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులుగా పెద్దేటి అభిషేక్, బోధనం శ్రీనివాస్, మరొక 30 మంది సభ్యులతో నియోజకవర్గ సమితిని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

నేర నియంత్రణలో నిఘా నేత్రాల పాత్ర ముఖ్యం

విశాలాంధ్ర-మంగళగిరి : నేర నియంత్రణలో నిఘా నేత్రాలు పాత్ర చాలా ముఖ్యమైనదని రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ అన్నారు. సోమవారం మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామ పరిధిలోని కోకోకోలా కంపెనీ వారి సహకారంతో పెదవడ్లపూడి గ్రామంలో రూ.25 వేల విలువ గల సోలార్ సిస్టంతో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. గ్రామాలలో అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు, ప్రమాదాలు జరిగినప్పుడు ఈ నిఘ నేత్రాల ద్వారా గుర్తించి త్వరగా కేసులను ఛేదించవచ్చని ఆయన అన్నారు. మండలంలోని రూరల్ పరిధిలో అన్ని గ్రామాలలో ప్రజలందరూ ప్రధాన కూడలిలో, వ్యాపార సముదాయాల వద్ద నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకొని పోలీసువారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నిందితులను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : మాచవరం మండలం వేమవరం గ్రామంలో వంగవీటి రంగా విగ్రహా న్ని ధ్వంసం చేసిన నిందితులను తక్షణమే గుర్తించి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కాపు యువ సేన గురజాల నియోజక అధ్యక్షుడు మందపాటి దుర్గారావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఇటు వంటి సంఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. మళ్ళీ, మళ్ళీ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-దుర్గి : డిగ్రీ పూర్తి చేసిన ప్రతిఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ 2021 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తిచేసిన వారు 2025లో జరిగే కృష్ణా-గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వినియోగించుకోనుటకు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. 6వ తేదీతో గడువు ముగుస్తుందని తెలిపారు.

మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు సోమవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 66వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు అందజేశారు. మంత్రి నారా లోకేష్‌కు లబ్దిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆశాబాల మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ స్త్రీశక్తి ద్వారా మహిళలకు స్వయం ఉపాధిలో మెళకువులు నేర్పి, తమ కాళ్లపై నిలబడి ఆర్థిక శక్తి పెంపుదించుకునేలా ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తూ తోడ్పాటునందిస్తున్నారన్నారు.

తహసీల్దార్‌గా సుజాత బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర- శావల్యాపురం: మండల తహశీల్దార్ గా కే.సుజాత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ సుజాత సాధారణ బదిలీలో భాగంగా శావల్యాపురానికి వచ్చారు. బాధ్యతలు చేపట్టిన సుజాతను డీటీ వేముల వెంకట నాగరాజు, రిసర్వే డిటి నాసరయ్య, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛాలుతో ఘనంగా సత్కరించారు.

FEDBANK
FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71 ఎ, పోవై, పాస్పోలి, ముంబై-400087

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("ది యాక్ట్") & ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్" నిబంధనల కింద

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద నిబంధనల 3తో చదివే చట్టంలోని సెక్షన్ 13(12 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ నోటీసు అందిన తేదీనుంచి 60 రోజుల్లోగా సదరు నోటీసు(లు)లో పేర్కొన్నట్లుగా మొత్తం బకాయిని చెల్లించవలసిందిగా ఈ కింది రుణగ్రహీత(లు)కు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల)ను స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం గోడకు అతికించడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు అందజేత అమలు చేయబడుతున్నది. డిమాండు నోటీసు(ల)లోని అంశాలు ఈ క్రింద క్రింద వివరించచబడ్డాయి:-

వ. నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు ఒకవేళ అయితే ఆస్తి హక్కుదారు	హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా ఆస్తుల వివరాలు	చట్టం లోని 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బకాయి
1	రుణ ఖాతా నెం.**FEDPTBSTL0478619 & FEDASGSTL0490161** **1.ఎం/ఎస్. శ్రీ బాల జనరల్ అండ్ మిల్క్ సెంటర్ (రుణగ్రహీత) దానికి యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న వి.పద్మావతి** డి.నం.8-10-295, నెహ్రూ నగర్, 1వ లైన్, రామాలయం దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. **2. శ్రీమతి వంగవీటి పద్మావతి, భర్త ఉదయ భాస్కర్ (సహ రుణగ్రహీత), 3. శ్రీ వంగవీటి ఉదయ భాస్కర్, తండ్రి పిచ్చయ్య శాస్త్రి వంగవీటి (సహ-రుణగ్రహీత) ఇద్దరి నివాసం:** డి.నం. 8-10-295, నెహ్రూ నగర్ 1వ లైన్, రామాలయం దగ్గర, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ - 522001.	గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, గుంటూరు టౌన్ బేరింగ్, డి.నం.215/ఎ1, మున్సిపల్ పాత వార్డు నం.5, కొత్త వార్డ్ నం.8, బ్లాక్ నెం.1,టీఎస్ నెం.13/2,డి.నెం.8-10-295, అసెస్‌మెంట్ నెం.1021063094, ఆర్‌సిసి దాబా ఇంటితో కూడిన 254 చదరపు గజాల స్థలం. హద్దులు: తూర్పు : యెల్లా రాజేశ్వరమ్మ ఆస్తి: దక్షిణం:యద్దాల హరి ఆస్తి: పడమర: 3 అడుగుల వెడల్పు మార్గం ఉత్తరం: మున్సిపల్ రోడ్డు. **వంగవీటి ఉదయభాస్కర్ సొంత ఆస్తి.**	**తేదీ: 25.10.2024** తేదీ: 14.10.2024 నాటికి FEDPTBSTL0478619 నందు రూ.26,69,521/- (ఇరవై ఆరు లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) & FEDASGSTL0490161 నందు రూ.2,52,243/- (రెండు లక్షల యాభై రెండు వేల రెండువందల నలభై మూడు రూపాయలు మాత్రమే) **ఎన్‌పీఏ తేదీ: 04-10-2024**
2	రుణ ఖాతా సంఖ్య: **FEDVJJ0HL0528045** **1. శ్రీమతి ఎస్‌కె శంషాద్ భర్త షేక్ గౌస్ (రుణగ్రహీత) 2.శ్రీమతి షేక్ సానియా తండ్రి షేక్ గౌస్ (సహ-రుణగ్రహీత) ఇద్దరి నివాసం:** 42-112, డాబాకొట్లు రోడ్, గంగమ్మ గుడి దగ్గర, అజిత్ సింగ్ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520015. మరియు డి.నం.747,748, ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర , డి.నం.1-18 దగ్గర, ప్లాట్ నెం.1, 4వ అంతస్తు, ఫ్లాట్ నెం.50, పల్లవి సుధ హైట్స్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు మున్సిపాలిటీ, ఆంధ్రప్రదేశ్ - 522005 వద్ద కూడా	గుంటూరు రెవెన్యూ జిల్లా, నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో, గుంటూరు మున్సిపాలిటీ పరిధిలోని అంకిరెడ్డిపాలెం గ్రామంలోని డి.నెం.747,748లో 2477 చ.గ.లు లేదా 2071.087 చ.మీ.ల విస్తీర్ణంలో ఉన్న స్థలం మొత్తంగా. ప్లాట్ నెం.1 హద్దులు: తూర్పు: జి.శ్రీనివాసరావు ఆస్తి కొంత మరియు వాగు పోరంబోకు ఆస్తి 197.5 అడుగులు; దక్షిణం: ఇతరుల ఆస్తి 131.9 అడుగులు; మళ్లీ తూర్పు : మన్నవ నాగే శ్వరరావు మరియు ఇతరుల ఆస్తి 17.6 అడుగులు; తిరిగి దక్షిణం: ఆకుల కోటేశ్వరరావు ఆస్తి మరియు ప్లాట్ నెం.116, 60.6 అడుగులు; పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు 47.9 అడుగులు; ఉత్తరం: తాటికొండ ఉమాశంకర్‌కు చెందిన ప్లాట్ నెం.2 ఆస్తి 60.0అడుగులు; మళ్లీ పడమర: ప్లాట్ నెం.2,3, 4,5,6లోని కొంత ఆస్తి 145.2 అడుగులు, తిరిగి ఉత్తరం: ఇతరుల ఆస్తి 65.8 అడుగులు. ఈ సరిహద్దుల పరిధిలో 2477 చదరపు గజాలు లేదా 2071.087 చదరపు మీటర్ల నుంచి అవిభక్త వాటా అంటే 45.04 చదరపు గజాలు లేదా 37.65 చదరపు మీటర్ల స్థలం. షెడ్యూల్-బి: పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ, అసెస్‌మెంట్ నం. 1021153296, దగ్గరి డి.నం.1-18 మొత్తం స్థలంలో 'పల్లవి సుధ హైట్స్' పేరుతో నిర్మిస్తున్న సముదాయంలో నాల్గవ (డబుల్ బెడ్ రూమ్) ఫ్లాట్ నం.501. ఫ్లాట్ హద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్ & ఖాళీ స్థలం దక్షిణం: ఖాళీ స్థలం పడమర: ఖాళీ స్థలం ఉత్తరం: ఖాళీ స్థలం. ఈ సరిహద్దుల పరిధిలో అన్ని పరికరాలతో, అటాచ్డ్ లెట్రిన్ బాత్‌రూమ్‌లు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం.1113204002337, డ్రైనేజ్ కనెక్షన్‌లో డిపాజిట్ మరియు ఉమ్మడి హక్కులు, లిఫ్ట్, నీరు, ఉమ్మడి మెట్లు, అపార్ట్‌మెంట్‌లో అందించబడిన అన్ని సౌకర్యాలలో సాధారణ సౌకర్యాలతో "పల్లవి సుధ హైట్స్" లోని 4వ అంతస్తులోని ఫ్లాట్ నం.501 (డబుల్ బెడ్ రూమ్) 1000 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, ఉమ్మడి ఏరియా మరియు కార్ పార్కింగ్ ప్రాంతం. షరతులకు లోబడి కొనుగోలు దారు ఎ & బి షెడ్యూల్‌లలో అన్ని అనుభవ హక్కులతో గల అన్ని సదుపాయాలు యొక్క యుటిలిటీ మరియు మరమ్మతు చార్జీలను భరించవలెను. హక్కులు. **శ్రీమతి ఎస్‌కె షంషాద్ సొంత ఆస్తి.**	**తేదీ: 25.10.2024** తేదీ: 14.10.2024 నాటికి రూ.26,60,913/- (ఇరవై ఆరు లక్షల అరవైవేల తొమ్మిది వందల పదమూడు రూపాయలు మాత్రమే) **ఎన్‌పీఏ తేదీ: 04-10-2024**
3	రుణ ఖాతా సంఖ్య: **FEDVIJ0HL0497345** **1. శ్రీమతి తురుమిల్లి స్వప్న, తండ్రి పప్పుల భాగయ్య (రుణగ్రహీత)** డి.నెం.23-103, శాంతి నగర్, చర్చి రోడ్డు పక్కన, కొండపల్లి, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521228. **2. శ్రీ పప్పుల భాగయ్య, తండ్రి తిరుపతయ్య (సహ-రుణగ్రహీత)** డి.నం.2-100, కొటికలపూడి , కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521456 **3. శ్రీ తురుమిల్లి జయరాజు తండ్రి సుబ్బారావు (హామీదారు)** డి.నం.23-103, శాంతి నగర్, పక్కన చర్చ్ రోడ్, కొండపల్లి కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ -521228. **ఆస్తి కలిగియున్నది :** శ్రీమతి తురుమిల్లి స్వప్న డి.నం:3-65, అర్.ఎస్.నం.637/1, పరిటాల గ్రామం, జి.పి, కంచికచర్ల మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521180.	కృష్ణా జిల్లా, కంచికర్ల-ఎస్ఆర్ఓ, పరిటాల గ్రామ పంచాయితీ ప్రాంతం, పరిటాల గ్రామం, డి.నం.3-70, అసెస్‌మెంట్ నం.1476, సర్వే నం.637/1 దీనిలో అన్ని అనుభవ హక్కులతో 194 చదరపు గజాల ఆస్తి. హద్దులు: తూర్పు: బజార్; దక్షిణం: బజార్; పశ్చిమం: నవులూరి నాగేశ్వరరావు ఆస్తి; ఉత్తరం: చింతల వెంకటేశ్వరరావు ఆస్తి. దీని కోసం తురుమిల్లి స్వప్న మొత్తం 194 చదరపు గజాల (ఆమె వాటాతో సహా) విస్తీర్ణం. **తురుమిల్లి స్వప్న సొంత ఆస్తి**	**తేదీ: 25.10.2024** తేదీ: 14.10.2024 నాటికి రూ.22,78,447/- (ఇరవై రెండు లక్షల డెబ్బై ఎనిమిది వేల నాలుగు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) **ఎన్‌పీఏ తేదీ: 04-10-2024**
4	రుణ ఖాతా సంఖ్య **FEDVIJSTL0508933** **1. ఎం/ఎస్. ఖాదర్ డైరీ ఫామ్ (రుణగ్రహీత)దీనికి ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని షేక్ ఖాదర్ మస్తాన్** డి.నం.9-13-855, మహాలక్ష్మి నగర్, స్తంబాల గరువు, వార్డ్ నం.2 గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522006. **2. శ్రీ షేక్ ఖాదర్ మస్తాన్ తండ్రి షేక్ చిన మస్తాన్ (సహ-రుణగ్రహీత) 3. శ్రీమతి షేక్ సైదాబీ భర్త షేక్ నన్నే సాహెబ్ (సహ-రుణగ్రహీత) 4. శ్రీ షేక్ గోపి తండ్రి ఖాదర్ మస్తాన్ షేక్ (సహ-రుణగ్రహీత)** 1 నుండి 4 వరకు నివాసం: డి.నం.4-85, చర్చి సమీపంలో మల్లవరం, పెదపలకలూరు, గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ - 522005. **ఇంకా వద్ద :** నివాసిత ఇంటి భవనం డి.నం.235/బి ,డి.నం.4-85,అసెస్‌మెంట్ నం.150, మహాలక్ష్మి చెట్టు దగ్గర, మల్లవరం గ్రామపంచాయతీ, చినపలకలూరు పరిమితులు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522018	గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, చినపలకలూరు శివారు, మల్లవరం గ్రామపంచాయతీ ప్రాంతం: చినపలకలూరు డి.నం.235/బి, ఎసి.2 -80 సెంట్ల విస్తీర్ణంలో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి భవనంతో పాటు 113 చదరపుగజాల విస్తీర్ణపు ఆస్తి. హద్దులు: తూర్పు: బజార్; దక్షిణం: బత్తుల కోటిరెడ్డి ఆస్తి; పశ్చిమం: ఉదుముల రాజారెడ్డి ఆస్తి; ఉత్తరం: సోదారపు సూరి ఆస్తి. పై సరిహద్దులలో ఆర్‌సిసి దాబా ఇంటితో 113 చదరపు విస్తీర్ణం. ఎస్.సి.నం.00524, 00525. **శ్రీ షేక్ ఖాదర్ మస్తాన్ సొంత ఆస్తి**	**తేదీ: 25.10.2024** తేదీ: 14.10.2024 నాటికి రూ.24,34,759/- (ఇరవై నాలుగు లక్షల ముప్పై నాలుగు వేల ఏడువందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) **ఎన్‌పీఏ తేదీ: 04-10-2024**

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు పరిపూర్ణమయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించడమైనది.
ఫెడ్‌ఫినా హామీ ఉన్న రుణదాత అని మరియు రుణగ్రహీతలు (లు) పొందిన రుణ సదుపాయం స్థిరాస్తి/ఆస్తులు రుణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి(లు)పై హామీ ఉన్న రుణం అని రుణగ్రహీత(లు) గమనించవచ్చు. రుణగ్రహీత(లు) నిర్ణీత గడువులోగా తమ బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయడంలో విఫలమైతే, సర్ఫేశీ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అన్ని హక్కులను వినియోగించుకోవడానికి ఫెడ్‌ఫినా కలిగి ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మరియు చెల్లింపును గ్రహించడానికి పరిమితం కాదు.
ఫెడ్‌ఫినా అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తుల(ల) విక్రయం తర్వాత, ఫెడ్‌ఫినాకు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా ఫెడ్‌ఫినాకు ఉంది. ఈ పరిహారం ఫెడ్‌ఫినాకు ఏ ఇతర చట్టం కింద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సురక్షితమైన ఆస్తులను విడిపించుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి, రుణగ్రహీత(లు) ఫెడ్‌ఫినా యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా పెట్టిన ఆస్తి(లు)ని పరిష్కరించడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఇతరత్రా ఏదైనా పద్ధతుల ద్వారా హామీగా పెట్టిన ఆసి(ల)ని బదిలీ చేయడం నుండి నిరోధించబడింది / నిషేధించడమైనది. మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి దానిని పొందవచ్చును.

తేదీ : 29/10/2024, ప్రదేశము : గుంటూరు

సం/- (అధీకృత అధికారి), ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

17న రెడ్డి సంఘం కార్తీక వన భోజనాలు

విశాలాంధ్ర - వినుకొండ : శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి వినుకొండలోని రెడ్డి సంఘం కార్యాలయం నందు సోమవారం సమావేశం జరిగింది. రెడ్డి పెద్దలు అందరూ హాజరై నవంబర్ 17న జరిగే రెడ్డి కార్తీక వన భోజనాలు గురించి మరియు స్కాలర్ షిప్స్ గురించి చర్చ జరిగింది. దీనికి పెద్దలందరూ ఆమోదించి అనేక మంది పిల్లలు స్కాలర్ షిప్ కొరకు విరాళాలు ఇచ్చారు. అలాగే వనభోజనా లకు వస్తు రూపంలో అనేకమంది సరుకులు ఇస్తాము అని హామీ ఇచ్చారు . అలాగే వెల్లటూరు రోడ్డు నందు రెడ్డి బిల్డింగ్, సత్రం వర్క్ చాలా స్పీడుగా నడుస్తుంది. దీనికి కూడా అనేకమంది దాతలు విరాళాలు యిచ్చివున్నారు. త్వరలో బిల్డింగ్ పూర్తి చేస్తామని, దానిలో స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ పెట్టి రెడ్డి యువతకు ఉపాధి అవకాశాలను పొందే విధంగా చేస్తామని ప్రెసిడెంట్ శివారెడ్డి అన్నారు. అలాగే సెక్రెటరీ పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 17న జరిగే వన భోజనాలు కార్యక్రమంకు, స్కాలర్షిప్ కార్యక్రమంకు అందరూ సహకరిం చాలని , విరాళాలు కూడా రెడ్డి పెద్దలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ కర్నాటి చెన్నకేశవ రెడ్డి, మూలక రామతులసి రెడ్డి , కొత్త కృష్ణా రెడ్డి ,గంధం బాలిరెడ్డి , కేసరి ప్రకాష్ రెడ్డి, తుపాకుల కొండల్ రెడ్డి, సోము వెంకటేశ్వర రెడ్డి, రొద్దా శ్రీనివాసరెడ్డి , బిక్కం వెంకట నారాయణ రెడ్డి, మాలపాటి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా ఆలోచన వేదిక సేవలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి అనుబంధ విభాగమైన నాట్కో క్యాన్సర్ సెంటర్ సేవలను గుర్తించి ఒక స్వచ్ఛంద సంస్థగా స్పందించి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్లో డాక్టర్ కిరణ్ కుమార్ సమక్షంలో నాట్కో విభాగాధిపతి డాక్టర్ జి.దుర్గాప్రసాద్కు ప్రజా ఆలోచన వేదిక ద్వారా స్వచ్ఛంద సేవకులు వల్లూరి సదాశివరావు రూ.50 వేలు అందజేశారు. కార్యక్రమంలో ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఏ.జాహ్నవి, డాక్టర్ వెంకారెడ్డి, డాక్టర్ జె.మురళీకృష్ణ పాల్గొన్నారు.

'రక్తదానం శిబిరం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పోలీస్ అమరవీరుల వారోత్సవం సందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, ప్రైమ్ హాస్పిటల్స్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో కలెక్టరేట్ రోడ్ సమీపంలో ఉన్న పోలీస్ కళ్యాణ మండపంలో 'రక్తదాన శిబిరం' ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎస్పీ ఎస్. సతీష్కుమార్ ప్రారంభించి రక్తదానం చేసిన సిబ్బందిని అభినందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం జీజీహెచ్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు డాక్టర్ సురేష్ కుమార్ రక్తదానం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పావులూరి రమేష్, అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు, వల్లె సుబ్రహ్మణ్యం, చావా శివాజీ, కె ఆనందరావు, కె. సత్యనారాయణ, సైకం శ్రీనివాసరెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

రక్తదానంపై అపోహలు వీడండి: ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అమరవీరుల స్మారకోత్సవాలలో భాగంగా స్థానిక పోలీస్ కళ్యాణ మండపంలో పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రారంభిం చారు. ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్, రమేష్ హాస్పిటల్, ఒమేగా హాస్పిటల్స్, ప్రభుత్వ వైద్యశాలలో ప్రముఖ వైద్యుల ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం, ఉచిత మెడికల్ క్యాంపు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని అన్నారు. ప్రజాక్షేత్రంలో నిత్యం ప్రజాసేవకే అంకితమైన పోలీసులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం బాగుంటుందన్నారు. ఈ వైద్య శిబిరంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతు, ఏఆర్ డీఎస్పీ శాంత కుమార్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సీతారామయ్య, ఆర్ఐలు శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి ప్రకృతి వైద్య విధానమే శరణ్యం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సంపూర్ణ ఆరోగ్యానికి ప్రకృతి వైద్య విధానమే శరణ్యమని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేచరపతి డైరెక్టర్ డాక్టర్ కె.సత్య లక్ష్మి అన్నారు. పంచ భూతాలతో నిర్మించబడ్డ మనిషి ఆ ప్రకృతి మాత ద్వారానే ఎటువంటి అనారోగ్య సమస్యలకైనా పూర్తి స్వస్థతను, సంపూర్ణ ఆయుష్షును పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆనంద తీర్థ అగ్రహారం, త్రిగుణ నేచర్ క్యూర్ అండ్ యోగా క్లినిక్లో జరిగిన ప్రకృతి వైద్యుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సత్యలక్ష్మి మాట్లాడుతూ సనాతన భారతీయ జీవన విధానంలో పతంజలి, చరకుడు, శస్రుతుడు, వాగ్భటుడు వంటి ఋషి వైద్యులు ప్రసిద్ధి గాంచారన్నారు. యోగ ప్రకృతి హోమియో, యునాని, సిద్ధల పేరుతో ప్రకృతి వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. విశ్రాంత జాతీయ కౌన్సిల్ సభ్యురాలు బొల్లాప్రగడ శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ఆరోగ్య సూత్రాలను పాటించటం యోగా లాంటి అత్యున్నత వ్యాయామాన్ని అవలంబించడం ప్రకృతి వైద్యం మూలాలైన ఆహార నియమాలు ఆరోగ్య సూత్రాలను పాటించటానికి ఆక్యూ ప్రెషర్, ప్రకృతి వైద్యాన్ని, ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళేందుకు ద్వాక్రా సంఘాలు, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రచయిత పెద్ది సాంబశివరావు ఆంగ్లం నుండి తెలుగులోకి అనువదించిన ప్రకృతి వైద్యం పుస్తకాన్ని డాక్టర్ సత్యలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో కొమ్మరాజు కృష్ణ (ప్రకృతి సంజీవిని ట్రస్ట్ వ్యవస్థాపకురాలు) డాక్టర్ కృష్ణవేణి, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఉమా సుందరి, డాక్టర్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని విద్యార్థి సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో ఉమెన్ ఎంపవర్మెంట్, వాల్యూ ఎడ్యుకేషన్ విభాగాలు సంయుక్తంగా సోమవారం కేఎల్ విశ్వవిద్యాలయంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా, మానసిక ఆరోగ్య ఆవశ్యకతపై ర్యాలీ జరిపారు. అనంతరం విద్యార్థుల జీవిత లక్ష్య సాధనలో మానసిక ఆరోగ్యం ఎలాంటి కీలకపాత్ర పోషిస్తుందో అనే అంశంపై వర్క్షాప్ ఏర్పాటు చేశారు. ప్రముఖ మానసిక ఆరోగ్య నిపుణుడు అనుమకొండ అనంత్ కుమార్.. మానసిక ఆరోగ్యం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు. హైకోర్టు న్యాయవాది పోలిశెట్టి

సుభాషిణి జెండర్ సెన్సిటైజేషన్ అంశంపై విశదీకరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ రూత్ రమ్య, వాల్యూ ఎడ్యుకేషన్ సెల్ హెచ్ఓడీ డాక్టర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శశి భూషణ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వార్డు సచివాలయ అడ్మిన్ ఉద్యోగుల గూబ పగలకొట్టండంటూ రాజకీయ పార్టీ నేత ఎద్దు శశి భూషణ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు గౌరవప్రదంగా పట్టణాలలో, గ్రామాల్లో ప్రజలందరికీ అత్యంత చేరువగా ఉంటూ అనేక రకాల సేవలను అందిస్తున్నారని, ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ఉద్యోగులు పనిచేస్తున్నారని అన్నారు. అటువంటి సచివాలయ ఉద్యోగులను కించపరుస్తూ, అవమానపరుస్తూ దుర్భాషలాడుతూ చేసిన ఆ రాజకీయ నేత వ్యాఖ్యలను కమిటీ తప్పుబట్టింది.ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఒంగోలుకు చెందిన రాజకీయ నేతను చట్టబద్ధంగా శిక్షించాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది.

ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డిపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

విశాలాంధ్ర-మాచర్ల: ఎంతో ప్రజాదరణ పొందిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి నియోజక వర్గంలో కమ్మ సామాజిక వర్గాన్ని దూరం పెడుతున్నాడంటూ ఓ ప్రధాన పత్రికలో వెలువడిన కథనాన్ని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు తీవ్రంగా ఖండించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల రోజున నాటి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్వాయి గేట్ పోలింగ్ బూతులో ఈవీఎంల ధ్వంసానికి పాల్పడు తుండగా ఎదిరించి గాయాలపాలైన శేషగిరిరావును ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి విస్మరించారంటూ వచ్చిన ఆరోపణ అవాస్తవమ న్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందించిన ఎమ్మెల్యే జూలకంటి నాగిరెడ్డి, దుర్గాంబ కమ్మ సామాజిక వర్గంతో సత్సంబంధాలు కలిగి ఉన్న సంగతిని ఆయన గుర్తు చేశారు. అలాంటి కుటుంబం నుండి వచ్చిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికుల, మతాలకు అతీతంగా పాలించడమే ఆయనకు తెలుసన్నారు. ఎమ్మెల్యేపై అసత్య కథనాలు ప్రచురించటం ఎంతవరకు సబబన్నారు.

పుష్ కార్ట్స్ పునరుద్ధరణ

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలో పాడైపోయిన పుష్ కార్ట్స్ వల్ల పారిశుధ్య కార్మికులు పడుతున్న అవస్థల్ని తొలగించడానికి ఎమ్మెల్యే జి వి ఆంజనేయులు పిలుపు మేరకు మునిసిపల్ చైర్మన్ దస్తగిరి, మునిసిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్ ఇరువురు చొరవ తీసుకొని అధ్వానంగా పాడైన పుష్ కార్ట్స్ ని త్వరిత గతిన తయారు చేయించి పునరుద్ధరించబడిన పుష్ కార్ట్స్ని పారిశు ధ్య కార్మికులకు అందజేయడం జరిగింది. పొడిచెత్తను వేరు చేసి ఇవ్వడం వల్ల పునర్వి నియోగపర చదగిన వస్తువులను వేరుచేసి వాటి అమ్మకం వల్ల మునిసిపల్ కార్యాలయంకు ఆర్థిక స్వావలంబన కలుగుతుందని తెలిపారు. ప్రమా దకర చెత్తను వేరుచేసి ఇవ్వడంవల్ల ఆ చెత్తను గుంటూరు వద్దనున్న జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నకు పంపించడం ద్వారా పట్టణం చెత్త రహితంగా పరిపూర్ణంగా తీర్చిదిద్దేందుకు సహ కరించాలని కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ప్రజలను కోరారు.

అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి బుధవారం, శనివారం పసి పిల్లలకు అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు ఇన్ఛార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25న రాష్ట్ర ప్రభుత్వం వ్యాక్సిన్ స్టోర్స్ నుంచి అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు జిల్లా వ్యాక్సిన్ స్టోర్స్కు సరఫరా చేయబడ్డాయని, వాటిని వెను వెంటనే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేసినట్లు ఆయన తెలిపారు.

CHANGE OF SURNAME

I, Velupuri Vijay Kumar (Old Name), S/o. Velpuri Krishna Rao, residing at # 12-270, NTR Colony, Near Railwy Bridge, Tadepalle, Guntur District, Andhra Pradesh. I have changed my surname to **Velpuri Vijay Kumar (New Name).** Hence forth I will be known as **VELPURI VIJAY KUMAR**

RBL BANK apno ka bank

ఆర్బీఎల్ బ్యాంక్ లిమిటెడ్

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 1వ లేన్, షాహుపురి, కొల్హాపూర్-416001.

కరస్పాండెన్స్ అడ్రస్ : ఆర్బిఎల్ బ్యాంక్ లిమిటెడ్, సాయికల్యాణి టవర్స్, నం.56/105, జి.ఎన్.చెట్టి రోడ్డు, టి.నగర్, చెన్నై-600 017

సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(2) కింద నోటీసు ప్రచురణ

ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు) బ్యాంకు నుంచి వారు వినియోగించుకున్న పరపతి/రుణ సౌకర్యాలకు సంబంధించి అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లించడంలో విఫలమైనందున వారి యొక్క రుణఖాతాలను నిరర్థక ఖాతా (ఎన్పీఏ)గా 30-09-2024న వర్గీకరించడమైనది. మీ ఖాతాను వర్గీకరించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సర్ఫేసిచట్టం) యొక్క సెక్షన్ 13(2) కింద వారి యొక్క చిరునామాలో తెలిసిన చిరునామాలకు నోటీసులు జారీచేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారులు/ తనఖాదారు పేరు, చిరునామా & ఎ/సి నం.	తనఖా పెట్టబడిన ఆస్తి వివరాలు	నోటీసు తేదీ మొత్తం బకాయి
1	1. శ్రీ తమ్మా బల్లి బసవయ్య తండ్రి వెంకటప్పయ్య (రుణగ్రహీత) 2. శ్రీమతి సామ్రాజ్యం తమ్మా భర్త వెంకటప్పయ్య (సహ-రుణగ్రహీత), అందరి చిరునామా: 12-35బి, హరీష్పేట, అడవుల దీవి, కుంచినపూడి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522262. రుణ ఖాతా నం : 609000998621 రుణం మొత్తం :	శ్రీ తమ్మా బల్లి బసవయ్య సొంత ఆస్తి : గుంటూరు జిల్లా , నిజాంపట్నం మండలం, రేపల్లె ఎస్ఆర్ఓ. నందు డాక్యుమెంట్ నం. 1350/2020తో రిజిస్టరయి ఉన్నది, హరీష్పేట పంచాయతీ, అడవుల దీవి, సర్వే నం.73లో ఇల్లు మరియు ఆర్సిసి భవనంతో 484 చదరపు గజాలు లేదా 406.56 చదరపు మీటర్ల కొలత నివాసిత ఆస్తి యొక్క రిజిస్టర్డ్ తనఖా/ఈక్విటబుల్ మార్ట్గేజ్ ఆస్తి. హద్దులు ఈ కిందివిధంగా: తూర్పు: ఆర్ & బి రోడ్డు 36, దక్షిణం: బొడుగు నాంచారయ్య స్థలం 121, పడమర: లంకె ఏసుబాబు స్థలం 36, ఉత్తరం: తిరుమలశెట్టి రాజాబాబు స్థలం 121	14.10.2024 తేదీ: 11.10.2024 నాటికి రూ.18,71,409.44/- (పద్దెనిమిది లక్షల డెబ్బై ఒక్కవేల నాలుగు వందల తొమ్మిది రూపాయిలు నలభై నాలుగు పైసలు మాత్రమే)

*దయచేసి మొత్తం బకాయి మొత్తంలో రికవరీ చర్యలు, చట్టపరమైన ఖర్చులు, యాదృచ్ఛిక ఖర్చులు మరియు ఇన్ని ఛార్జీలు మొదలైన వాటితో అనుబంధించబడిన అదనపు ఖర్చు ఉండదని గమనించండి.

ప్రదేశము : గుంటూరు

తేదీ : 29/10/2024

సం/- అధీకృత అధికారి

ఆర్బీఎల్ బ్యాంక్ లిమిటెడ్.

స్వచ్ఛత అందరి బాధ్యత : రాధిక

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్వచ్ఛత అందరి బాధ్యత అని గుంటూరు జిల్లా స్టెప్ మేనేజర్ బి రాధిక అన్నారు. భారత ప్రభుత్వము, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్ర (మై భారత్) గుంటూరు మరియు స్టెప్ అండ్ యువజన వ్యహారాలు శాఖ గుంటూరు వారి సంయుక్త అద్వర్యంలో ఈ దీపావళి మై భారత్ కోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక గాంధీ పార్క్ ఎదురుగ ఉన్న కూరగాయాల మార్కెట్ ఏరియాలో స్వచ్ఛతా కార్యక్రమం చేపట్టారు. ఈ నెల 28 నుండి మూడు రోజుల పాటు దీవాలి విత్ మై భారత్ అనే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుం టూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధి కారి కిరణ్మయి దేవిరెడ్డి, మార్కెట్ పరిసర ప్రాంతాలలోని వ్యాపారులు, యువత పాల్గొన్నారు.

సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : ఎమ్మెల్యే జీవీ

విశాలాంధ్ర-శావల్యాపురం: అధికారులు తమ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, ప్రజల నుండి మన్ననలు పొందాలని, అలాగే సమస్య తీవ్రతను బట్టి ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకుని వెళ్లాలని ఎమ్మెల్యే జివి ఆంజనేయులు అన్నారు. మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజలు రాగా సానుకూలంగా స్పందించి వారి వద్ద నుండి అర్జీలను ఆయన స్వీకరించి, అర్జీలను ఆయా సంబంధిత శాఖ అధికారులకు అందజేసి తక్షణం వాటిని పరిష్కరించవలసిందిగా ఎమ్మెల్యే ఆదేశించారు. విధుల పట్ల బాధ్యతరహితంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవని తెలిపారు. ప్రజాదర్బార్ సమస్యలపై ఎప్పటికప్పుడు సమీక్ష చేపడతామన్నారు. ప్రజా దర్బార్ వేదికలో ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రిసర్వే గ్రామాల్లోని రోడ్లు నిర్మానాలు వంటి వాటిపై 129 అర్జీలు వచ్చాయి. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పేరుమీన శీతారామయ్య, తాహశీల్దార్ సుజాత, సిడిపిఓ అనురాద, ఎలక్ట్రికల్ ఎడిఎ వెంకటేశ్వరరెడ్డి, ఎఈలు వెంటేశ్వరస్వామి, రామారావు, నటరాజ్, మండల టీడీపీ అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు, టీడీపీ నాయకులు యరమాసు కోటేశ్వరరావు, గడిపూడి విశ్వనాథం, బత్తుల వెంకటేశ్వర్లు, బొల్లా పేరయ్య, దొడ్డా ఏడుకొండలు, చింతా గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కరించాలి: కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో సోమవారం చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పీజీఆర్ఎస్‌లో ప్రజలు ఇస్తున్న అర్జీలను మరుసటి వారానికి పరిష్కారం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. క్షేత్ర స్థాయి పర్యటనల్లో సదరు ఫిర్యాదులను తాను నేరుగా పరిశీలిస్తానని, జీఎంసీ పరిధి కాని, పరిష్కారం చేయడానికి వీలులేని వాటికి విభాగాధిపతి తగిన వివరాలతో ఎండార్స్మెంట్ ఇవ్వాలని అన్నారు. ప్రజల నుంచి అందిన 25 ఫిర్యాదులు స్వీకరించారు. అధికారులతో మాట్లాడుతూ వీధిదీపాల సమస్యలు 24 గంటల్లో పరిష్కరించాలన్నారు. పీజీఆర్ఎస్‌కు 64 ఫిర్యాదులు అందాయన్నారు. నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్ శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, సీఎంహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రవి, మేనేజర్ బాలాజీ బాష తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓట్లు నమోదు చేసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి సభ్యుల ఎన్నికలకు అర్హులైన పట్టభద్రులను ఓటరుగా నమోదు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ-2025 ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదుపై కలెక్టర్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, గంగరాజు, ఆర్డిఓ శ్రీనివాస రావు లతో కలసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికలకు గుంటూరు జిల్లాలో ఇప్పటి వరకు 39 వేల దరఖాస్తులు మాత్రమే అందాయని, ఏఈఆర్వోలు క్షేత్రస్థాయిలో విస్తృత స్థాయిలో అర్హత ఉన్న ఓటరుకు అవగాహన కల్పించి, ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.

ఉపాధ్యాయుల ప్రమోషన్స్ షెడ్యూల్ విడులపై ఎస్టీయూ హర్షం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మున్సిపల్ ఉపాధ్యాయులకు ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో వున్న పదోన్నతులకు షెడ్యూల్ విడుదల చేయడం పట్ల రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. చిలకలూరిపేట ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం ఎస్టీయూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం హర్షం వ్యక్తం చేస్తుందని తెలిపారు. రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులు పెండింగ్ సమస్యలు పట్ల స్పందించాలని కోరుతూ 18న రాష్ట్రస్థాయి అధికారుల సమావేశంలో ప్రాతినిధ్యం చేసిన మీదట ఉపాధ్యాయ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఉత్తర్వులు విడుదల చేశారని తెలిపారు. ఉపాధ్యాయులకు బదిలీలకు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన హర్షణీయ మన్నారు. చిలకలూరిపేట ఏరియా కార్యదర్శి వినుకొండ అక్కయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, వడ్లన జయప్రకాష్, షేక్ మక్బూల్ బాషా, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు బొంత రవి, షేక్ మస్తాన్ వలి, ఎడ్లపాడు మండల అధ్యక్షులు జి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ నాయకులు చావల మల్లేశ్వరరావు, యం శారదా, ఇనకొల్లు అంకమ్మరావు, పి.సాగర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర, తెనాలి : ఉమ్మడి గుంటూరు కృష్ణా గ్రాడ్యుయేట్స్ జరగబోయే యంయల్‌సి ఎన్నికకు అర్హులైన గ్రాడ్యుయేట్స్ అందరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని ఏపి నవచైతన్య బిసి సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడిబోయిన గంగాయాదవ్ కోరారు. అభ్యర్థులు 2021 నవంబరు 1 లోపు గ్రాడ్యుయేట్ పూర్తి చేసి వుండాలని, ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికలకు నూతనంగా ఓటును నమోదు చేసుకోవాలని, పాత ఓటు వుండదని చెప్పారు.

గుంటూరు-కృష్ణా జిల్లాలతో పాటు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల యంయల్‌సి ఎన్నికలు కూడా జరుగుతాయని నవంబరు 6న ఓటు నమోదు చేసుకునేందుకు చివరి రోజు అని, ఈలోపుగా తమ ఓటును నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

కత్తితో దాడి... యువకుడు మృతి

విశాలాంధ్ర-దుర్గి : కత్తితో దాడి చేయగా యువకుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని అడిగోప్పల గ్రామంలో గుట్టమీద సెంటర్ స్పీడ్ బ్రేకర్ వద్ద సోమవారం జరిగింది. హత్యకు సంబంధించి స్థానిక పోలీసు స్టేషన్‌లో కారంపూడి సర్కిల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సుధీర్ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన షేక్ సైదా(ముతాకూలీ)(29), షేక్ జానీబాష, నబీషా ముగ్గురు కలిసి మద్యం త్రాగుతూ సైదా బావమరిది అయిన జానీబాషను మద్యం మత్తులో తిట్టాడు. దీంతో జానీబాష తన స్నేహితుడైనా పెరుగు శివరామకృష్ణ అలియాస్ శివకు ఫోన్ చేసి సైదా తనను తిడతున్నాడని చెప్పాడు. తరువాత శివరామకృష్ణ, సైదాకు ఫోన్ చేసి జానీబాష ఎందుకు తిడుతున్నావని ప్రశ్నించాడు. మాటామాటా పెరిగి అసలు నువ్వు ఎక్కడ ఉన్నావని శివరామకృష్ణ సైదాను అడిగాడు. తాను బేకరీ వద్ద ఉన్నానని సైదా చెప్పడంతో శివరామకృష్ణ అక్కడికీ వచ్చి తన వద్ద ఉన్న కత్తి తీసి సైదా ఛాతీపై ఎడమ వైపున పొడవడంతో సైదా అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అతనిని వైద్యం కోసం బంధువులు దుర్గిలో ఓ ప్రవేట్ వైద్యశాలకు తరలించగా అప్పటికే సైదా మృతి చెందినట్లు తెలిపారు. గతంలో హైదరాబాద్‌లో ఉంటున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి షేక్ హుస్సేన్ మూడు నెలల క్రితం మృతుడి భార్యకు తప్పుడు మెసెజ్ పెట్టడంతో అప్పుడు అతనితో క్షమాపణలు చెప్పించినట్లు తమ విచారణలో తెలిసిందన్నారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి తండ్రి మాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

డీఈఓగా సీవీ రేణుక బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా నూతన విద్యాశాఖాధికారిగా సీవీ రేణుక సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సంఘ నాయకులు ఆర్‌వీ సుబ్బారావు, ప్రధానో పాధ్యాయుల సంఘం నాయకులు ఏ.తిరుమలేష్ ఆధ్వర్యంలో పలువురు డీఈవోను కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డీఈవో సీవీ రేణుక మాట్లాడుతూ జిల్లాను విద్యారంగంలో రాష్ట్ర స్థాయిలో ముందు వరుసలో ఉంచడానికి మనందరం సమిష్టి కృషి చేయాలన్నారు.

మెప్మా ఆర్పీలను విధుల్లో తీసుకోవాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చిలకలూరిపేట మున్సిపాలిటీలో మెప్మా శాఖలో ఆర్పీలుగా పని చేస్తున్న కొంతమందిని ఇటీవల తొలగించారని, వారిని విధుల్లో తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మెప్మా మరియు వెలుగు యానిమేటర్ల యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) చిలకలూరిపేట కమిటీ గౌరవ అధ్యక్షురాలు, సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ కోరారు. ఈ మేరకు బాధిత ఆర్పీలతో కలసి సోమవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా చిలకలూరిపేట మున్సిపాలిటీలో మెప్మా శాఖలో ఆర్పీలుగా పని చేస్తున్న వారిని తొలగించారన్నారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మున్సిపల్ అధికారులతో మాట్లాడి రెండు రోజులలో అందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బొంతా భగత్ సింగ్, మెప్మా ఆర్పీల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు సాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఆపదలో ఉన్న వారికి చేయూత అందించాలని ఇన్నర్‌వీల్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని చెప్పారు. క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలోని రైయిన్‌బో ఆసుపత్రిలో సీరియస్ కండిషన్‌లో చికిత్స పొందుతున్న పేద బాలుడు శివసాయికృష్ణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.45వేలను వైద్య ఖర్చుల నిమిత్తం బాలుడి కుటుంబ సభ్యులకు చెల్లించారు. ఈ సందర్భంగా గట్టు సరోజిని మాట్లాడుతూ బాలుడి విషయం తెలియగానే క్లబ్ సభ్యులు స్పందించి ఆర్థిక సహాయం అందజేశారన్నారు.కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యదర్శి జయలక్ష్మి, క్లబ్ పూర్వ అధ్యక్షురాలు రమాదేవి, సాదినేని లక్ష్మి పద్మ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా దళితుల ఆందోళన

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని గామాలపాడులో ఉన్న ఓ సిమెంటు కర్మాగారానికి వ్యతిరేకంగా స్థానిక దళిత కుటుంబాలకు చెందిన పలువురు సోమవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పల్నాడు రైతు సేవా సంఘం కన్వీనర్ కోలా నవజ్యోతి, గామాలపాడు, ఇరికేపల్లి సొసైటీ భూముల పోరాట కమిటీ నాయకుడు పోలే సుధీర్ తదితరులు మాట్లాడుతూ గామాలపాడు సొసైటీ కింద 75.44 ఎకరాల భూములు ఉన్నాయన్నారు. అవన్నీ 1982 నుంచి వివాదంలోనే ఉన్నాయని తెలిపారు. అయినప్పటికీ ఓ సిమెంటు పరిశ్రమకు చెందిన యాజమాన్యం దళితుల భూముల్లోకి చొరబడి అందులో అక్రమంగా మైనింగ్ చేసిన ఆ కంపెనీపై చట్ట ప్రకారం పెనాల్టీ వేసి వసూలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. క్రిమినల్ కేసు కూడా నమోదు చేయాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా తాజాగా ఆ భూముల్లో రోడ్లు వేసి మొక్కలు నాటడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. వీటన్నింటిపై ఆ సిమెంటు కర్మాగారం మేనేజ్‌మెంట్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సొసైటీ సభ్యులు తెలిపారు. దీనిపై ఆ పరిశ్రమ మేనేజ్‌మెంట్ వర్గాలు మాట్లాడుతూ మా కంపెనీ భూముల్లోకి అనధికార వ్యక్తులు చొరబడి 180 మొక్కలు తొలగించిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, తిరుపతిలో మొదటి అవుట్లెట్ను ప్రారంభించింది

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆంధ్రప్రదేశ్లో 4 బ్యాంకింగ్ అవుట్లెట్లను బ్యాంక్ కలిగి ఉంది మరియు దేశవ్యాప్తంగా 972 బ్యాంకింగ్ అవుట్లెట్లను కలిగి ఉంది. తిరుపతి, ఆంధ్రప్రదేశ్, 28 అక్టోబర్, 2024- ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఉత్కర్ష్ ఎస్ఎఫ్బిఎల్), ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో తమ కొత్త బ్యాంకింగ్ అవుట్లెట్ ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ఈ ప్రారంభంతో, స్థానిక కమ్యూనిటీలకు బ్యాంకింగ్ సేవలను మరింతగా అందుబాటులోకి తెచ్చేలా బ్యాంక్ రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరించటం కొనసాగిస్తోంది. ఈ విస్తరణ గురించి ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఎండి %డ% సీఈఓ, శ్రీ గోవింద్ సింగ్ మాట్లాడుతూ, "తిరుపతిలో మా బ్యాంకింగ్ నెట్వర్క్ ను విస్తరించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. రాష్ట్రంలో మా కార్యకలాపాలను విస్తరించే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు, ఈ బ్యాంకింగ్ అవుట్లెట్ ప్రారంభోత్సవం, స్థానిక కమ్యూనిటీలకు బ్యాంకింగ్ సేవలను పొందడంలో మాత్రమే కాకుండా, స్థానిక కమ్యూనిటీలలో ఆర్థిక అభివృద్ధి, ఆర్థిక చేరిక మరియు సాధికారతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది" అని అన్నారు.

భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు

విశాలాంధ్ర-పెడన: పెడన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బల్ల ప్రసాద్ అన్నారు ప్రసిద్ధిగాంచిన పట్నంలోని శ్రీ గంగా పార్వతీ సమేత అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో చేయాల్సిన ఏర్పాట్లపై అభివృద్ధి కమిటీ చైర్మన్ బల్ల ప్రసాద్ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు కమిటీ సభ్యులతో చర్చించారు ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని సందర్శించారు కార్తీక మాసంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశామని మూడు వారాలు పాటు అన్న సమారాధన నిర్వహిస్తామని బల్ల ప్రసాద్ తెలిపారు పవిత్ర కార్తీక మాసం లో మహిమాన్వితుడైన అగస్త్యేశ్వర స్వామిని భక్తులు దర్శించుకుని తరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

జగన్‌ను జైలుకు పంపటానికి కుట్ర : ఎలిజబెత్ రాణి

విశాలాంధ్ర-గన్నవరం : షర్మిలమ్మకు పెళ్లి అయ్యి 25 సంవత్సరాలు దాటినా కూడా తన అన్న జగన్ కష్టార్జితం నుండి చెల్లికి ప్రేమతో ఆస్తి ఇస్తే నేడు ఆ జగన్ ని జైలుకి పంపటానికి షర్మిలమ్మ,చంద్రబాబు,కాంగ్రెస్ తో కలిసి కుట్రతో ఆయన్నే బజారుకు ఈడుస్తోంది అని జపిటిసి ఎలిజబెత్ రాణి అన్నారు.పైగా జగన్ ఆస్తి కోసం కోర్టుకు వెళ్లారని దుష్ప్రచారం చేస్తున్నారు,జగన్ కోర్టుకు కాదు వెల్లింది నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌కు వెళ్ళారు.ఈడీ కి అటాచ్ చేసిన ఆస్తులను జగన్ కి తెలియకుండా బదలాయించే ప్రయత్నం షర్మిలమ్మ వారితో కలిసి చేసారు.దీనివల్ల న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీతో జతకట్టి జగనన్నను జైలుకు పంపటం కుట్ర కాదా అనిసామాన్య ప్రజలందరు అనుకుంటున్నారు అని ఆమె అన్నారు. ఈ ఘటనను ప్రజలందరు గమనించలని కండించాలని ఆమే కోరారు.

ఆయుర్వేదంపై విద్యార్థులకు అవగాహనుండాలి

విశాలాంధ్ర-గన్నవరం : ఆయుష్ 9వ దినోత్సవం పురస్కరించుకుని, ధనవంతరి జయంతి వేడుకలలో భాగంగా సోమవారం తేలప్రోలు ప్రభుత్వ ఆయుర్వేదిక్ హాస్పిటల్ నందు డాక్టర్ లక్ష్మి సౌజన్య ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ప్రజలకు అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తేలప్రోలు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో ఉపాధ్యాయులతో ఆరోగ్య అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు వివిధ విభాగాలలో ప్రకృతి పరిరక్షణ, అవగాహన, డ్రాయింగ్ కాంపిటీషన్,జనరల్ నాలెడ్జ్, క్విజ్ కాంపిటీషన్ ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించి అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తేలప్రోలు జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, తేలప్రోలు ప్రభుత్వ ఆయుర్వేదిక్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా బాలల చట్టాలు

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ పట్టణం రైతుపేట ఓసి క్లబ్ లో బాలల చట్టాలపై అవగాహన సదస్సు మరియు సామర్థ్యం పెంపుదలలో సోమవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు,అంగనవాడి సహాయక రాండ్లుకు సిడిపిఓ భాగ్య రేణుక ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నాకు ఇష్టమైన శాఖలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఒకటి మహిళలే ముందుండి ఈ వ్యవస్థను నడిపిస్తారు. చాలా బలవర్ధకమైన పౌష్టికాహార నాణ్యమైన ఆహారాన్ని తల్లి,బిడ్డలకు అందిస్తారు. గత వైసిపి ప్రభుత్వం లో ధైర్యంగా రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు పోరాటాలు చేసిన వ్యవస్థ ఈ అంగన్వాడి వ్యవస్థ నారా చంద్రబాబునాయుడు హయాంలోనే అంగన్వాడి కార్యకర్తలకు మరియు సహాయకులకు వేతనాలు పెంచడం జరిగినది.నాణ్యమైన బాలామృ తాన్ని మరల రాష్ట్రానికి తీసుకు వచ్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడు కి దక్కుతుంది. అంగన్వా డీ వ్యవస్థ తయారుచేసే చిక్కీలు మరియు పౌష్టికాహారాలు పిల్లల పెరుగుదలకు ఎంతగానో దోహదపడతాయి.నేటి బాలలే రేపటి పౌరులు వారి ఆహార స్థితిగతులు బాగుంటేనే వారి యొక్క మానసిక స్థితి మరియు ఉల్లాసం అన్ని బాగుంటాయి.

బాల్య వివాహాలు ఎక్కడికక్కడ నిరోధించి అరికట్టే ఏకైక వ్యవస్థ అంగన్వాడీ వ్యవస్థ. చిన్నపిల్లలను మరియు వారి తల్లిదండ్రులను వివేకవంతు లను చేసి బాల్యవివాహాలను అరికట్టాలి.అంగన్వాడి వ్యవస్థ ఒక మాటలో చెప్పాలంటే చాలా బలవర్ధ కమైన వ్యవస్థ మీకు ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా నా కార్యాలయానికి వచ్చి నాతో మాట్లాడి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చని ఈ సందర్భంగా సౌమ్య తెలిపారు. చివరిగా అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు మరియు సిడిపిఓ శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య ని శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిడిపిఓ కృష్ణకుమారి సూపర్వైజర్లు కరుణ వెంకటరావమ్మ, తారాబి,ప్రభావతి కరీమా, శ్రీలత, శ్రీదేవి,ఈశ్వారత్ అంగన్వాడి కార్యకర్తలు,అంగన్వాడి సహాయక రాండ్లు పాల్గొన్నారు.

మధుమేహం, ఎండోక్రైనాలజీ చికిత్సల్లో విప్లవాత్మక ఆవిష్కరణలు

- ఆధునిక చికిత్సలతో ప్రజలకు మరింత మెరుగైన చికిత్సలు
- యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ డయాబ్ ఎండో కాన్ 2024లో వక్తలు
- పలు అంశాలపై నిపుణుల విశ్లేషణాత్మక ప్రసంగాలు
- 500 మందికి పైగా వైద్యుల హాజరు
- ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కృష్ణ శేషాద్రికి గోల్డ్ మెడల్ ప్రదానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మధుమేహం, ఎండోక్రైనాలజీ చికిత్సల్లో విప్లవాత్మక ఆవిష్కరణలు చోటుచేసుకున్నాయని యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్, ప్రఖ్యాత డయాబెటాలజిస్ట్ డాక్టర్ యలమంచి సదాశివరావు తెలిపారు. వైడీఆర్ఎఫ్ డయాబ్ ఎండో కాన్ 2024 సదస్సు నగరంలోని జీఆర్టీ గ్రాండ్ హోటల్లో ఆదివారం జరిగింది. ఈ సదస్సులో డాక్టర్ సదాశివరావు ప్రసంగిస్తూ.. మధుమేహం, ఎండోక్రైనాలజీ విభాగాలకు సంబంధించి అందుబాటులోకి వచ్చిన ఆధునిక చికిత్సా విధానాలతో ప్రజలకు మరింత మెరుగైన చికిత్సలు అందించేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. అత్యాధునిక పరిజ్ఞానం, నవీన ఆవిష్కరణల గురించి డయాబ్ ఎండో కాన్ 2024లో సమగ్రంగా చర్చించించినట్లు చెప్పారు. నూతన చికిత్సా విధానాల గురించి వైద్య నిపుణులు అవగాహన పెంపొందించుకునేందుకు ఈ సదస్సు అద్భుతమైన వేదికగా నిలిచిందని డాక్టర్ సదాశివరావు తెలిపారు. దాదాపు 500 మంది వైద్యులు హాజరైన ఈ సదస్సులో 25 మంది ప్రముఖ వైద్య నిపుణులు వివిధ అంశాలపై ప్రసంగించారు. ప్రీ డయాబెటిక్ దశలోనే సమస్యను గుర్తించి అడ్డుకోవడం, మధుమేహ వ్యాధిని తిప్పికొట్టడం, టైప్-1 డయాబెటిస్ నియంత్రణకు అందుబాటులోకి వచ్చిన ఆధునిక ఔషధాలు, మధుమేహ నియంత్రణలో శరీర బరువు నియంత్రణ యొక్క పాత్ర తదితర అంశాలపై సదస్సులో కూలంకుషంగా చర్చ జరిగింది. సంబంధిత అంశాలపై ప్రతినిధులు అడిగిన సందేహాలకు వైద్య ప్రముఖులు వివరణాత్మకంగా సమాధానాలిచ్చారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రెండు సీఎంఈ క్రెడిట్ పాయింట్లను కేటాయించింది. యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ డయాబ్ ఎండో కాన్ 2024లో ప్రముఖ ఎండోక్రైనాజిస్ట్ డాక్టర్ కృష్ణ శేషాద్రికి గోల్డ్ మెడల్ ప్రదానం చేసి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైడీఆర్ఎఫ్ ట్రస్టీ డాక్టర్ హిమన యలమంచి, సెక్రటరీ డాక్టర్ ఐశ్వర్య యలమంచి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ అమూల్య యలమంచి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వైద్యశాల ఎండీ డాక్టర్ శ్రావణకుమార్ సేవలు అనితర సాధ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రజా వైద్యశాల ఎమ్ డి డాక్టర్ శ్రావణ కుమార్ సేవలు అనితర సాధ్యమని, ఆయన సేవలు స్వచ్ఛంద సంస్థలు ఆదర్శనీయంగా తీసుకోవాలని నగర మేయర్ భాగ్యలక్ష్మీ, సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. వైద్య వృత్తిలో 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా వైద్యశాల ఎమ్ డి డాక్టర్ శ్రావణ కుమార్ బుడమేరు వారియర్స్ పేరుతో అన్ని రకాలుగా వరద బాధితులకు సేవలు అందించిన 580 మందికి సత్కారం, ప్రశంసపత్రాలు అందించారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కలరా ఆసుపత్రి సమీపంలోని ఎస్ వి కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు,ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్,తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్ బేగ్,నగర వైసీపీ నాయకులు పోతిన మహేష్,జనసేన నాయకులు బాడిత శంకర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ సురేష్ బాబు , బాబు శ్రీనివాసన్ , టూటౌన్ పోలీస్ స్టేషన్ సి.ఐ, కొండలరావు చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు .చిన్నారుల సంప్రదాయం సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అమరావతి జే.ఏ.సి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వరరావు, రైల్వే సివిల్ డిఫెన్స్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ బృందం, ప్రముఖ లేడీ యాంకర్ చంద్రిక, పొలిటికల్ యాంకర్ కత్తెర ప్రదీప్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో 82 స్వచ్ఛంద సేవా సంస్థలు, 580 మంది సేవా తత్పరులు, 15 మంది హైకోర్టు అడ్వొకేట్స్, ప్రజావైద్యశాల సిబ్బంది అందరినీ సత్కరించారు. గతంలో కరోనా మహమ్మారి విజృంభించినప్పుడు కూడా ప్రాణాలు ఫణంగా పెట్టిన కరోనా ఫ్రెంట్ వారియర్స్ ని గుర్తించి సత్కరించిన సందర్భం గుర్తు చేసుకొని వక్తలు అందరూ డాక్టర్ శ్రావణం కుమార్ కి ప్రశంసించారు.

రైల్వే ఉద్యోగులకు 'మ్యాన్ ఆఫ్ ది మంత్' సేఫ్టీ అవార్డులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విధి నిర్వహణలో అప్రమత్తతో ఉంటూ రాబోతున్న ప్రమాదాన్ని తక్షణం గుర్తించి సకాలంలో స్పందించి చర్యలు తీసుకున్న విజయవాడ డివిజన్‌లోని ముగ్గురు ఉద్యోగులకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డులను జీఎం అరుణ్‌కుమార్ జైన్ చేతుల మీదుగా అందజేశారు. సోమవారం రైల్ నిలయం నుండి ప్రిన్సిపల్ హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్-ఆరు డివిజనల్ రైల్వే మేనేజర్లు (డిఆర్ఎంలు) కార్యాలయాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.జీఎం భద్రత, సమయపాలన,సరుకు రవాణా లోడింగ్ పనితీరును క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ముఖ్యంగా భద్రతపై దృష్టిని మరింత మెరుగుపరచడానికి ఫీల్డ్ సిబ్బందితో మరింత పరస్పర చర్య చేయాలని అధికారులను ఆదేశించారు. రైలు సర్వీసుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని డివిజనల్ రైల్వే మేనేజర్లందరికీ సూచించారు.అనంతరం డివిజన్‌లో సేఫ్టీ అవార్డులను పొందిన వారిని అభినందించారు. రైలు ప్రయాణాల విధుల్లో అసాధారణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతిచోట భద్రతా అంశాలపై దృష్టి పెట్టాలని కోరారు. "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డు పొందిన వారిలో ఉప్పులూరులో పాయింట్స్‌మెన్‌గా పని చేస్తున్న సిహెచ్ బాబురావు లోడ్ చేసిన వస్తువుల రేక్‌పై హాట్ యాక్సిల్ విరిగి ఉండటం గమనించి అధికారులకు సమాచారం అందించగా రైలును నిపివేసి బోగిని వేరు చేశారు.అలా కాకుండా ముందుకు వెళ్ళిఉంటే ప్రమాదం జరిగి ఉండేది దానిని నివారించటం జరిగింది.అలాగే బిట్రగుంట వద్ద లోడ్ చేసిన గుడ్సు రేక్‌లో హాట్ యాక్సిల్ విరిగి ఉండటాన్ని ఆ గుడ్సు రైలు మేనేజర్ హీరాలాల్ మీనా అధికారులకు సమాచారం అందించగా రైలును నిపివేసి బోగిని వేరు చేశారు.మెకానికల్ విభాగంలో టెక్నీషియన్‌గా పని చేస్తున్న ఎన్.ప్రశాంత్ గత నెల 3న రైలు నెం.12246 బెంగళూరు-హౌరా వెళ్ళుతున్న ఎక్స్‌ప్రెస్‌లో ఒక కోచ్‌కు సైడ్ సెకండరీ కాయిల్ స్ప్రింగ్ విరిగిపోయింది గమనించి అధికారులకు సమాచారం అందించి ప్రమాదం జరగకుండా కాపాడినందుకు ఈ అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డులు పొందిన వారిని విజయవాడ డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ అభినందించారు.

బ్రహ్మదేశం మాధవ్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ, బీఆర్టీఎస్ వాకర్స్ క్లబ్ సభ్యులు బ్రహ్మదేశం మాధవ్‌కు డాక్టర్ లభించింది. అనంతపురం జేఎన్‌టీయూ డాక్టరేట్ ప్రదానం చేసింది. మాధవ్ కంప్యుటేషన్ ఎఫిషియెంట్ వీడియో ఫ్రేమ్ ఇంటర్‌పొలేషన్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్టీఎస్ వాకర్స్ క్లబ్ డెప్యూటీ గవర్నర్ డాక్టర్ బ్రహ్మదేశం వసంత కుమార్, వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొండాగుంట రాము, కోశాధికారి గుర్రం ఏడుకొండలు, మాధవ్‌ను అభినందించారు.

వాకర్స్ సేవలు విస్తృతం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వాకర్స్ సేవలు విస్తృతం చేయాలని వాకర్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ చిన్నం రామకృష్ణ అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటి మేరకు సేవలు అందించాలని ఆయన సూచించారు. స్థానిక దుర్గాపురం గులాబీతోటలో శ్రీ అమరావతి వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ అధ్యక్షుడిగా బందారు వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా రాజనాల లక్ష్మి శ్రీనివాస్, కోశాధికారి ఎస్కే రఫీద్, పి.రవి. ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్ తదితర రులచేత ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమం లో వాకర్స్ పాస్ట్ గవర్నర్ రావి కృష్ణారావు, కోశాధికారి జి.వి.మురళీకృష్ణ, డెప్యూటీ గవర్నర్లు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్, ఇమ్మానేని కృష్ణప్రసాద్, ఎన్‌వీబీ ప్రసాద్, రీజినల్ కార్యదర్శి కొండాయగుంట రాము, గుర్రం ఏడుకొండలు, బి.ఆంజనేయరాజు తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ మెరుగుదలకు : కమిషనర్

విశాలాంధ్ర-గుడివాడ : పట్టణంలో శానిటేషన్ మేరుదలకు అన్ని చర్యలు తీసుకున్నట్లు మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ పి.శ్రీనివాసరావులు తెలిపారు. సోమవారం పట్టణంలోని నెహ్రూ చౌక్ సెంటర్, రాజేంద్రనగర్, ఏలూరురోడ్డు, కోతిబొమ్మసెంటర్, బంటుమిల్లిరోడ్, విజయ వాడరోడ్, బైపాస్‌రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ రోడ్డు, బేతవోలు ధనియాలపేట ఇందిరానగర్‌కాలనీ, వాంబే కాలనీలలో శానిటేషన్ పనులను కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్లు పరిశీలించారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే పాలన : రావి

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తూ సిఎం చంద్రబాబు ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ముందుకు సాగుతుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు అన్నారు. సోమవారం నందివాడ మండలంలో నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమం నిర్వహించి, మండలంలోని అరిపిరాల, రామాపురం, వెంకట రామాపురం, వెన్ననపూడి గ్రామాల్లో రూ.38 లక్షల నిధులతో గ్రామాల్లో నిర్మించనున్న సిసి రోడ్లకు మాజీ ఎమ్మెల్యే రావి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, తమ్మలపల్లి, రామపురం సర్పంచ్‌లు రాధాకృష్ణ, కాకరాల సురేష్, నాయకులు చేకూరు జగన్‌మోహన్‌రావు, మద్దాలి ఇస్సాకు, సూరపనేని సురేష్, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

ఖో-ఖో పోటీల్లో కృష్ణా జిల్లా జట్టుకు ద్వితీయస్థానం

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 25న జరిగిన 43వ ఆంధ్రప్రదేశ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి బాలుర, బాలికల ఖో-ఖోపోటీలలో కృష్ణాజిల్లా బాలుర జట్టు ద్వితీయస్థానంలో నిలిచినట్లు ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షా, కార్యదర్శులు మడక ప్రసాద్, మద్దినేని సత్యప్రసాద్‌లు సోమవారం తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ నెల 25న చిత్తూరు జిల్లా కాణిపాకం జిల్లా పరిషత్ హైస్కూల్ జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్స్ ఖో-ఖో పోటీలలో కృష్ణాజిల్లా బాలర జట్టు ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ పోటీలలో బహుమతులు సాధించిన జట్టుకు ఖో-ఖో సంఘం చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఉప విద్యాశాఖ అధికారిణి ఐ.పద్మారాణి కృష్ణాజిల్లా కామన్ బోర్డ్ సెక్రెటరీ షేక్ జాన్‌సాహెబ్, ఎస్.పి.ఎస్. పాఠశాల హెచ్ఎం టి.ఎం.ఈ.రాణి, అభినందలు తెలిపారు.

టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

-ఎల్వీపీఈఐ నేత్ర వైద్యులు సుశాంక్ బలేరావు

విశాలాంధ్ర-విజయవాడ: దీపావళి సందర్భంగా టపాసులు, ఇతర మందుగుండు సామాగ్రి కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్వీపీఈఐ కన్సల్టెంట్ ఆఫ్తాల్మాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ సుశాంక్ బలేరావు సూచించారు. ఈ మేరకు విజయవాడ డాక్టర్ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం లోని ఎల్వీప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపీఈఐ) లో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడుతూ కంటికి గాయమైతే చేయవలసినవి, చేయకూడనివి వివరించారు. టపాసులు కాల్చేటప్పుడు కంటికి గాయం అయితే వెంటనే వైద్య సహాయం పొందాలన్నారు. కంటిని మృదువుగా కడగాలని, కంటికి రక్షణ కల్పించాలని, కన్ను నలపకూడదన్నారు. గృహ వైద్యాలు ఉపయోగించకూడదు అన్నారు. కంటి లోపలి తునకలను తొలగించవద్దన్నారు. గాయానికి నూనె ఇతర క్రీములు పూయకూడదన్నారు. టపాకాయలు వెలిగించే సమయంలో కేవలం మందంగా ఉన్న నూలు దుస్తులు ధరించాలని, అన్ని దుస్తులనూ బిగుతుగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో విజయవాడ ఎల్వీపీఈఐ హెల్ప్‌లైన్ నంబర్: 0866-6712009 / 7095152576లో సంప్రదించాల్సిందిగా కోరారు.

మధురానగర్ నుంచి ఎయిమ్స్‌కు ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మధురనగర్ నుంచి మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్ వరకు ఆర్టీసీ బస్సు సదుపాయాని కల్పించిన జిల్లా కలెక్టర్‌కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి ప్రజావేదిక లో వినతి పత్రం దావు బుచ్చయ్య కాలని నుంచి మధురానగర్, సాంబమూర్తి రోడ్ మీదుగా మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్‌కు ఆర్టీసీ సిటీ బస్ సర్వీసులు ఏర్పాటు గురించి ప్రజోపయోగ నిమిత్తం ఇవ్వడం జరిగింది. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు బొండా ఉమా ఆర్టీసీ అధికారులతో చర్చించి మూడు సిటీ సర్వీస్ బస్‌లను ఈ రోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మదేశం వసంత్ కుమార్, కార్యదర్శి కొండాయ గుంట రాము,కోశాధికారి గుర్రం ఏడుకొండలు,మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మి తులసి,సింగం వెంకన్న,ఇమ్మానేని కృష్ణప్రసాద్,బోడి ఆంజనేయ రాజు.బందారు వెంకటేశ్వర రావు.నెక్కంటి ప్రసాద్. ఎం చెన్నారెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.